# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

ఆదివారం 24, డిసెంబర్ 2023 16 పేజీలు



# ఆధ్యాంతం.. అమోఘం



- భూలోక వైకుంఠం ..
- ఉత్తర ద్వారం నుండి భక్తకోటికి దర్శనమిచ్చిన వైకుంఠ రాముడు
- కన్నులారా వీక్షించి తరించిన భక్తజనం
- శ్రీరామ నామజపంతో మారుమ్రోగిన భద్రాద్రి
- భక్తుల సేవలో తరించిన అధికార యంత్రాంగం
- వైకుంఠ రాముడిని దర్శించుకున్న ప్రజాప్రతినిధులు

భద్రాచలం, ప్రభాతవార్త : బంగారు గరుఢ వాహనంపై శ్రీమన్నారాయణుడు, స్వర్ణగజ వాహనంపై సీతామహాలక్ష్మి అమ్మవారు, పసిడి హనుమద్ వాహనంపై లక్ష్మణస్వామి భక్తుల జయ జయ ధ్వానాల తో మంగళవాయిద్యాలతో శ్రీస్వామి వారి అంతరాలయం నుండి విహరిస్తూ శనివారం ఉదయం 5 గంటలకు వేదఘోష నడుమ వైకుంఠ ద్వారం ద్వారా భక్తజనులకు దర్శనమిచ్చిన దృశ్యం భూలోక వైకుంఠాన్ని తలపించింది. దక్షిణ అయోధ్యగా పేరొందిన భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి వారి దేవస్థానంలో వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలు ఈ నెల 13వ తేదీన అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో శనివారం వైకుంఠ ఏకాదశి పర్వదినంన, అతి ప్రధానమైన ఘట్టం ఉత్తరద్వార దర్శన మహోత్సవంగా వైభవోపేతంగా జరిగింది.

16 లో..



ప్రారంభం..



5 గంటలకు..



5 గంటల 11 నిమిషాలకు..



5 గంటల 20 నిమిషాలకు..



5 గంటల 30 నిమిషాలకు..



5 గంటల 40 నిమిషాలకు..



6 గంటలకు..

## సీతమ్మ సాగర్‌కి కేంద్రం షోకాజ్ నోటీస్

- పర్యావరణ అనుమతులు లేకుండా పనులేమిటి
- ఈఐఎ నిబంధనలు గాలికొదిలారు
- పబ్లిక్ హియరింగ్ చేపట్టనేలేదు
- కేవలం "టిఓఎస్" నే సమస్తం అనుకున్నారు
- 15 రోజుల్లో సమాధానం ఇవ్వాలని రాష్ట్రానికి హుకుం
- త్రిశంకు స్వర్గంలో సీతారామాలిఫ్ట్ ప్రాజెక్ట్



గత ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి స్మితాసబర్వాల్ పరిశీలన (ఫైల్‌ఫొటో)

2 లో..

అశ్వారావుపేట-ప్రభాతవార్త

ఉమ్మడి ఖమ్మం జిల్లాలను గోదారి నీళ్ళతో పునీతం చేస్తామంటూ ఓ పక్కన కొత్త ప్రభుత్వ పెద్దలు హామీలు గుప్పిస్తుండగా.,అసలీ సీతారామాలిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ముందుకు వెళుతుందా అనేట్టుగా.,అనేక ఆటంకాలు చుట్టుముడుతున్నాయి. ఈఐఎ నోటిఫికేషన్- 2006 నిబంధనలను గాలికొదిలారని, పబ్లిక్ హియరింగ్ చేపట్టనేలేదని, ఈ ప్రక్రియ పూర్తికాకుండా ప్రాజెక్ట్ పనులు మొదలెట్టడం చట్టవిరుద్ధమని, ఇందుకు సమాధానం చెప్పా లంటూ తెలంగాణా సర్కార్‌కి కేంద్ర ప్రభు త్వం "షోకాజ్ నోటీస్" జారీ చేయడంతో దీని భవితవ్యం ప్రశ్నార్ధకమయిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

## ఎంతో పురోభివృద్ధి సాధిస్తున్న సింగరేణి సంస్థ

- సింగరేణి కార్మికుల శ్రేయస్సు కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు
- సింగరేణి దినోత్సవ వేడుకల్లో మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్



9వ పేజీలో...

## కలెక్టరేట్‌లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

- పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల



16వ పేజీలో...

# సీతమ్మసాగర్‌కి కేంద్రం షోకాజ్ నోటీస్



గత ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి స్మితాసబర్వాల్ పరిశీలన (ఫైల్‌ఫొటో)

**పర్యావరణ అనుమతులు లేకుండా పనులేమిటి**

**ఈఐఎ నిబంధనలు గాలికొదిలారు**

**పబ్లిక్ హియరింగ్ చేపట్టనేలేదు**

**కేవలం "టిఓఆర్" నే సమస్తం అనుకున్నారు**

**15 రోజుల్లో సమాధానం ఇవ్వాలని రాష్ట్రానికి హుకుం**

**త్రిశంకు స్వర్గంలో సీతారామాలిఫ్ట్ ప్రాజెక్ట్**

**అశ్వారావుపేట-ప్రభాతవార్త**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలను గోదారి నీళ్ళతో పునీతం చేస్తామంటూ ఓ పక్కన కొత్త ప్రభుత్వ పెద్దలు హామీలు గుప్పిస్తుండగా., అసలీ సీతారామాలిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ముందుకు వెళుతుందా అనేట్టుగా., అనేక ఆటంకాలు చుట్టుముడుతున్నాయి. ఈఐఎ నోటిఫికేషన్-2006 నిబంధనలను గాలికొదిలారని, పబ్లిక్ హియరింగ్ చేపట్టనేలేదని, ఈ ప్రక్రియ పూర్తికాకుండా ప్రాజెక్ట్ పనులు మొదలెట్టడం చట్టవిరుద్ధమని, ఇందుకు సమాధానం చెప్పాలంటూ తెలంగాణా సర్కార్‌కి కేంద్ర ప్రభు త్వం "షోకాజ్ నోటీస్" జారీ చేయడంతో దీని భవితవ్యం ప్రశ్నార్ధకమయిందనే అభిప్రా యాలు వ్యక్తమవుతున్నాయి. మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన మెంట్ ఫారెస్ట్ అండ్ క్లయిమేట్‌ఛేంజ్(ఇంపాక్ట్ ఎసెస్‌మెంట్ డివిజన్) వారు 05.09.2023 తేదీన తెలంగాణా ఇరిగేషన్‌అండ్‌క్యాడ్ ప్రిన్సిపల్ కార్యదర్శికి ఈ నోటీస్ జారీ చేశారు. అండర్ సెక్షన్ 5 ఆఫ్‌ది ఎన్విరాన్‌మెంట్ (ప్రొటక్షన్) ఏక్ట్ 1986 తేది: 05.09.2023 తో నోటీస్ జారీ అయింది. ఈతేదీ నుంచి 15రోజుల్లో కనుక సరయిన సమాధానం చెప్పకపోతే చట్టపరిధిలో చర్యలు తప్పవని కాస్త కఠినంగానే హెచ్చరించడం ఇక్కడ గమనార్హం. పూర్తి వివరాలిలా ఉన్నాయి.

**ఎన్‌జిటి లో అఫిడవిట్ :**

పర్యావరణ అనుమతులేవీ లేకుండానే సీతమ్మసాగర్ రిజర్వాయర్ పనులు కొనసాగిస్తున్నారని గతంలో తెల్లం.నరేష్ మరికొందరు ఎన్‌జిటి సదరన్ జోన్ చెన్నయ్ ట్రిబ్యునల్లో ఓపి నెంబర్: 27/2023 ద్వారా కేసు వేసిన సంగతి తెలిసిందే. ఇందులో ఇంజంక్షన్ ఆర్డర్ ఇస్తూ అదే సమయంలో వాస్తవాలు తెలుసుకోవడానికి ట్రిబ్యునల్ 23.05.2023న ఒక నిపుణుల కమిటీని నియమించింది. ఈ కమిటి క్షేత్రస్థాయిలో అధ్య యనం చేసి 07.07.2023న న్యాయస్థానానికి నివేదిక ఇచ్చింది. అందులో విస్తుపోయే అంశాలు వెలుగుచూశాయి. బాధ్యతగల ఉన్నతస్థాయి ఇరిగేషన్ ఇంజనీర్లే ఇలాంటి బహుళార్ధకసాధక మెగా సాగునీటి ప్రాజెక్ట్ నిర్మాణాల విషయంలో కనీస నిబంధనలు పాటించలేదని తేలిపోవడం విడ్డూరం. ఇంతకీ నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదిక చూద్దాం.

**కేంద్ర ప్రభుత్వ అఫిడవిట్‌లో విస్తుపోయే అంశాలు :**

ఓపి నెంబర్: 27/2023 లో మినిస్ట్రీ ఆఫ్‌ఎన్విరాన్‌మెంట్ ఫారెస్ట్ అండ్ క్లయి మేట్‌ఛేంజ్ తరఫున "సైంటిస్ట్-ఎఫ్" హోదాగల తరుణ్‌కత్తుల అనేవారు 07.07.2023 తేదీన ఈ అఫిడ్‌విట్ దాఖలు చేశారు. మొత్తం 12 పారాల్లో వారు ప్రధానంగా చెప్పిందేమంటే భద్రాద్రికొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం అమ్మగారిపల్లె వద్ద నిర్మింపతలపెట్టిన సీతమ్మసాగర్ బ్యారేజ్ విషయంలో ఎన్విరాన్ మెంట్ ఇంపాక్ట్ ఎసెస్‌మెంట్ నోటిఫికేషన్-2006 (ఎమెండ్‌మెంట్స్) లోని నిబంధనలన్నీ గాలికొదిలేశారని చెప్పారు. ఇలాంటి భారీ ప్రాజెక్ట్‌ల నిర్మాణాలప్పుడు కేంద్ర ప్రభుత్వం ప్రాధమికంగా "టెర్మ్‌ఆఫ్‌రిఫరెన్స్" అనేది మంజూరు ఇస్తుందని, అదే విధంగా ఇక్కడ కూడా 29.06.2022 న టిఓఆర్ ఇవ్వగా, కేవలం ఈ ఆర్డరే సమస్తం అనుకుని ఇరిగేషన్ శాఖ దారితప్పిందని ఆరోపించారు. అసలు ఈ టెర్మ్‌ఆఫ్‌రిఫరెన్స్ నే "సెటెసైడ్" చేయమని రాయడం తీవ్రతను తెలియ పరుస్తున్నది. జూలై-2022 లో సంభవించిన వరద తీవ్రతని కూడా ఇక్కడ ప్రస్తావించి రూల్స్‌ప్రకారం లేనప్పుడు ఈ ప్రాంతపు ప్రజలు- అడవులు- జంతుజాలం-పర్యావరణం ఇలా అన్నింటికీ అనర్ధాలు తప్పదని అభిప్రాయపడ్డారు. పైగా ఇందులో అంతర్రాష్ట్ర వివాదాలకు దారితీసే ప్రమాదమున్న ప్రాజెక్ట్ కాబట్టి ఖచ్చితంగా కేంద్రప్రభుత్వ అనుమతులన్నీ అనివార్యమ న్నారు. ప్రొపొనెంట్ వైడ్ ప్రపోజల్ నెంబర్: ఐ ఎ/టి జి/ఆర్ ఐ వి/251367/2022 తేది:13.01.2022 ప్రకారం జారీ కాబడిన "టెర్మ్స్ ఆఫ్‌రిఫరెన్స్" లో ఈఐఎ స్టడీ నిర్వ హించి., ఆపైన సీతమ్మసాగర్ బ్యారేజ్., 320 మెగావాట్ల హైడ్రోఎలక్ట్రిక్ ప్రాజెక్ట్ నిర్మాణానికి ఎన్విరాన్‌మెంట్ క్లియరెన్స్ తీసుకోవాల్సి ఉండగా, వీటిని తెలంగాణా రాష్ట్ర ఇరిగేషన్ ఉన్నతాధి కారులు పూర్తిగా విస్మరించినట్లు ఆ అఫిడవిట్‌లో స్పష్టంచేశారు. 25నుంచి30శాతం పనులు కూడా కానిచ్చినట్లు ఆరోపించారు. ఇది ఈఐఎ-2006 చట్టాన్ని ధిక్కరించడమేనని అభిప్రాయ పడ్డారు. దీనిపై ఇప్పటికే తెలంగాణా నీటిపా రుదలకు షోకాజ్ నోటీస్ జారీచేశామని, ఆ అంశాలను పరిగణలోకి తీసుకుని కట్టు తప్పిన ఇరిగేషన్‌మీద తగు చర్యలు తీసుకోవాలని కూడా ఈ అఫిడవిట్‌లోని 13 వ పారాలో ట్రిబ్యునల్‌ని వారు కోరడంతో పరిస్థితి తీవ్రత ఎంత ఉన్నదో కనిపిస్తుంది.

05.09.2023 తేదీనుంచి 15రోజుల గడువు విధించింది కేంద్ర పర్యవరణ అటవీశాఖ. మరి ఆ తర్వాత తెలంగాణా ఇంజనీర్లు దానికి ఎలా స్పందించారో ఇంకా తెలియరాలేదు. ఈలోగా ఎన్నికల హడావిడి కాబట్టి సమాధానం ఇచ్చి ఉండకపోవచ్చు. ఇన్ని విఘ్నాలమధ్య సీతమ్మసాగర్ బ్యారేజ్- సీతారామాలిఫ్ట్ ఇరిగేషన్ ఎత్తిపోతల పూర్తయ్యే దెప్పుడో ? 2.73లక్షల హెక్టార్ల సాగయ్యేదెప్పుడో ? కాలమే సమాధానం చెప్పాలి. ఓపక్క కాలువలు-పంప్‌హౌజ్ నిర్మాణాల హడావిడి సాగుతున్నది. సీతమ్మసాగర్ బ్యారేజ్ పూర్తికాకుండా అందులోకి గోదారి నీళ్ళు ఎత్తిపడకుండా., ఆ తరువాతి దశలోని సీతారామాలిఫ్ట్ ఏవిధంగా సాకారమవుతుందో కూడా అంతుపట్టని అంశం.



## ఖమ్మంలో ఈస్తటిక్స్ సాహిత్య పురస్కారాలు

**ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రముఖ సాహితీవేత్తలు హాజరు**

**అట్టహాసంగా పుస్తకావిష్కరణ**

**ఖమ్మం విద్యావిభాగం,డిసెంబర్ 23, ప్రభాతవార్త ః**

తెలుగు సాహిత్య రంగ అభివృద్ధికై కవిత్వం, కథలను ప్రోత్సహించుటకు ఖమ్మం ఇస్తాటిక్స్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా కవిత్వం, కథల పోటీలు నిర్వహించి విజేతలకు పురస్కారాలు అందించే 2023 సంవత్సరానికి గాను దేశవ్యాప్తంగా ఉన్న తెలుగు కవులను ప్రోత్సహించేందుకు ఖమ్మంలోని హార్వెస్ట్ పాఠశాలలో పురస్కారాల సభను నిర్వహించారు. కవిత్వం, కథల విభాగంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ ప్రోత్సాహక బహుమతులు అందించారు. ఖమ్మం ఇస్తాటిక్స్ బాధ్యులు పి రవి మారుతి తెలిపారు. శనివారం జరిగిన సభకు ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రముఖ సాహితీవేత్తలు హాజరైయ్యారన్నారు. ప్రముఖ రచయిత్రి కత్తి పద్మ, ఎల్ఎస్ఆర్ ప్రసాద్, ప్రసాదమూర్తి, రమణమూర్తి, సంకిరెడ్డి నారాయణరెడ్డి, రమణజీవి, ముకామల చక్రదర్, అనంతులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కథలు , కవిత్వం విభాగంలో కవి వసీరా సంపూటి సెల్ఫీ రూ. 40వేలు బహుమతిని గెలుచుకుందని మరో ముగ్గురికి ప్రత్యేక ప్రశంసంగా అవార్డులు ప్రత్యేక జ్యూరీ నిర్ణయించింది. అనిల్ డ్యాని కవిత్వ సంపుటి గాంధారి వాన, లండ సాంబమూర్తి, కవితా సంపుటి నాలుగు రెక్కల పిట్ట, అరుణ నారద పట్ల కవితా సంపుటి లోపలి ముసురు ప్రత్యేక ప్రశంసకు అర్హమైనవిగా జ్యూరీ ఎంపిక చేసిందని వారు తెలిపారు. కథల విభాగంలో ఉత్తమ కథగా శ్రీ ఊహ రచన లడాయి రూ. 25వేలు బహుమతిని గెలుచుకుందని, ద్వితీయ ఉత్తమ కథ రచనగా స్వర్ణ కిలారి రచన ఆరోతనం రూ. 15వేలు బహుమతిని, తృతీయ ఉత్తమ కథగా జి ఉమామహేశ్వర్ రచన సంభావన రూ. 10వేలు బహుమతిని గెలుచుకున్నాయని, మరో 2కథలకు జ్యూరీస్ చాయస్‌గా ప్రత్యేక బహుమతులు ఇవ్వడం జరిగిందని, ఆ కేటగిరిలో పెద్దింటి అశోక్‌కుమార్ కథ కలలు రాలుతున్న నేల, కుప్పిలి పద్మ నా స్నేహితురాలు మణిపూర్ ఎక్స్ ఎంపికైయ్యాయని వారు వివరించారు. బహుమతులు గెలుచుకున్న 5కథలతో పాటు మరో 10కథలను సాధారణ ప్రచురణకు ఎంపిక చేసి ఒక సంపుటిగా ప్రచురించి నేడు అతిథులు ఆవిష్కరించడం జరిగిందని వారు వివరించారు. వీటిలో ముని సురేష్ పిళ్ళే కథ పడమటిల్లు పి శ్రీనివాస్ గౌడ్ కథ, నా కొడుకు లచ్చిమి నాదేళ్ళ అనురాధ కథ, మ్యూచువల్ దాసరి రామచంద్రరావు కథ, ఆకలి బహువచనం, రాయప్రోలు రమణశాస్త్రి కథ, ముదాబహం, తాళ్ళపల్లి యాకమ్మ కథ, ఆరడుగులు హుమాయున్ సంఘీర్ కథ, సుగంధ, కన్యగంటి అనసూయ కథ, నీవు నమ్మిన దారుల్లో శిరంశెట్టి కాంతారావు కథ, అడవి కన్నీరు పెట్టిందో కథలను సంకలనంలో ప్రచురించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఇస్తాటిక్స్ బాద్యులు పి రవిమారుత్, ప్రశీన్, సీతారాం, మువ్వా శ్రీనివాసరావు, వంశీకృష్ణ, ఫణీ, మాధవి, పగిడిపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తర ద్వార దర్శనంతో ముక్తి



**ఖమ్మం కార్పొరేషన్,ప్రభాతవార్త:**

శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం బోనకల్ రోడ్డు ఖమ్మంలో శనివారం ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని దేవాలయంలో ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేశారు. భక్తులు అధిక సంక్యలో పాల్గొని తీర్ధప్రసాదాలు స్వీకరించడం జరిగిందని దేవాలయ కమిటీ సభ్యులు, అర్చకులు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకుడు భక్తులకు ఉత్తర ద్వారా దర్శనం విశిష్టతను వివరిస్తూ.. మార్గశిర మాసంలో శుక్ల పక్షంలో వచ్చే ఏకాదశిని వైకుంఠ ఏకాదశి



అంటారని, శ్రీ మహావిష్ణువు గరుడ వాహనంపై 3 కోట్ల మంది దేవతలతో కలిసి భూలోకానికి వచ్చి భక్తులకు దర్శనమిస్తారని, అందుకే ముక్కోటి ఏకాదశి అని కూడా పిలుస్తారని, ముక్కోటి ఏకాదశి నాడు శ్రీ మహావిష్టువును ఉత్తర ద్వారం నుంచి దర్శించుకుంటే శుభాలు కలుగుతాయని, విష్ణు సహస్రనామ పారాయణం చేయడం వల్ల సమస్త పాపాలు తొలగి, భగవంతుడి అనుగ్రహం కలుగుతుందని తెలిపారు.

## ఆభరణాల ప్రదర్శనకు ముఖ్య అతిథిగా పాల్గొన్న మేయర్ నీరజ

**ఖమ్మం కార్పొరేషన్,ప్రభాతవార్త:**

శనివారం కార్పొరేషన్ పరిధిలో గల గ్రాండ్ గాయత్రీ హోటల్ నందు పీఎంజే జ్యువలరీ, ఆభరణాల ప్రదర్శనను ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత



రెండు సంవత్సరాల నుండి ఖమ్మం నగరంలో పిఎంజె ప్రదర్శనలు నిర్వహించడం, నగరం పెరుగుతున్న ప్రాముఖ్యతకు నిదర్శనమని, అనేక ప్రముఖ బ్రాండెడ్ కంపెనీలు రావడం సంతోషకరంగా ఉందని అన్నారు. జ్యువలరీ ప్రియులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వారితో పాటు పీఎంజే బిజినెస్ నిర్వాహకులు ఉన్నారు.

# కోదండ రామాలయంలో ఉత్తరద్వార దర్శనం




వైరా,డిసెంబర్23,ప్రభాతవార్త:

వైరా శ్రీకోదండ రామస్వామి దేవాలయంలో తెల్లవారుజామున మూడు గంటల నుండి అభిషేకాలు నిర్వహించారు. ఉదయం 5గంటలకు విశేష పుణ్యప్రద వైకుంఠ ఉత్తరద్వార దర్శనం కనులారా భక్తులు ఉదయం తెల్లవారుజాము నుండి వైకుంఠ ద్వార దర్శనం చేసుకున్నారు. భక్తులు సూర్యోదయానికి పూర్వమే నిద్రలేచి స్థాన సంధ్యాదులు ముగించుకొని ఉత్తర ద్వారం ద్వారా ప్రవేశించి ప్రదక్షిణ ముగించుకొని దైవ దర్శనం చేసుకున్నారు. భక్తులు ప్రత్యేక పూజలు అనంతరం వైకుంఠ ద్వారా దర్శనానికి భక్తులు బారులు తీరి శ్రీకోదండ రామాలయంలో సీతారామచంద్రమూర్తులను దర్శించుకున్నారు. వైరా మండలంలోని గొల్లపూడి శ్రీలక్ష్మినర్సింహస్వామి దేవాలయంలో భక్తులు విశేష పూజలు నిర్వహించి దైవ దర్శనం చేసుకున్నారు. వైరా పట్టణంలోని శ్రీహరిహరసుత అయ్యప్ప క్షేత్రం రాజరాజేశ్వరి అమ్మవారి దేవాలయంలో ఉన్న శివాలయంలో సాయినగర్‌లో ఉన్న షిరిడి సాయిబాబా మందిరంలో గణేష్ నగర్‌లో ఉన్న వరసిద్ధి వినాయక మందిరంలో ఉదయం 6గంటలకు అభిషేకాలు నిర్వహించి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీమాన్ ఆరుట్ల సతీష్‌కుమార్‌చార్యులు బ్రహ్మశ్రీ సురేష్‌శర్మ వైకుంఠ ద్వారా దర్శనం చేసుకోవడం వలన శుభ ఫలితాలు వివరించారు. ఈ ఏడాది ప్రారంభ మాసంలో జనవరి2న ముక్కోటి ఏకాదశి వచ్చింది. అయితే ఇదే సంవత్సరం చివరి నెల అయిన డిసెంబర్ నెలలో రెండోసారి కూడా వైకుంఠ ఏకాదశి వచ్చిందని, ప్రతిఏటా సూర్యుడు దక్షిణాయనం నుంచి ఉత్తరాయణంలోకి ప్రవేశించడానికి వైకుంఠ ఏకాదశి అంటారని, ధనుర్మాసంలో పూర్ణిమకు ముందు వచ్చే ఏకాదశి అవుతుందని, పురాణాల ప్రకారం శ్రీవిష్ణుమూర్తి గరుడ వాహనంపై ముల్లోకాల నుంచి ముక్కోటి దేవతలతో కలిసి భూలోకంలోకి అడుగుపెట్టి భక్తులందరికి దర్శనమిస్తారు. శ్రీమహావిష్ణు యోగ నిద్రలో లేచిన తర్వాత వైకఉంఠ ద్వారాలు తెరుచుకున్న రోజుని దీనికి సూచన గానే వైష్ణవాలయాల్లో ఉత్తర ద్వారాలు తెరుస్తారని అందుకనే దీనిని వైకుంఠ ఏకాదశి అంటారని ముక్కోటి దేవతలు ఈ సమయంలో మహావిష్ణువును దర్శిస్తారని పూజిస్తారని అందుకే దీనిని ముక్కోటి ఏకాదశిని పురాణాలు తెలియజేసినట్లు అర్చకులు తెలిపారు. సుమధుర మూర్తిని ఏకాదశి రోజున వేయి కనులతో వీక్షించి సేవించి తరించిపోవాలని మూడు కోట్ల మంది దేవతలు వైకుంఠమునకు చేరుకునే పుణ్యప్రదమైన రోజు కనుక ఇది వైకుంట ఏకాదశిగా ముక్కోటి ఏకాదశిగా భక్తులు పిలుసూనత ఉంటారని దీనిని మోక్షాత్త ఏకాదశి కూడా పిలుస్తారని తెలిపారు. ఈ రోజు ఉత్తర ద్వారా దర్శనం చేసుకుంటే విశేష పుణ్యప్రదాలు లభిస్తాయని తెలిపారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆలయాల కమిటీ చైర్మన్‌లు మిట్టపల్లి సత్యంబాబు, పొడపాటి నాగేశ్వరరావు, కొప్పురావూరి వెంకటకృష్ణ, పుప్పాల అనంతరామయ్య, భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు. తీర్థప్రసాదాలు అందించారు. వైరా వరసిద్ధి వినాయక మందిరంలో 5వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత, దుర్గాప్రసాద్, రంగా వాసవి, సత్యనారాయణ, మాదినేని నాగరాణి, లక్ష్మణరావు దంపతులు విశేష పూజలు నిర్వహించి గోత్రనామాలతో అభిషేకాలు నిర్వహించారు. అయ్యప్ప క్షేత్రం దగ్గర ఉన్న వేద పాఠశాల నందు వేద పాఠశాల ఆచార్యులు ఆధ్వరనయంలో డాక్టర్ కాపా మురళీకృష్ణ గోపూజలు నిర్వహించారు. చింతోజు నాగేశ్వరరావు, సీత దంపతులు హనుమాయమ్మ తదితరులు పాల్గొన్నారు. ఆలయాల్లో భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు అయ్యారు.

# అన్ని మతాలను గరవిస్తాం: డాక్టర్ కాపా మురళీకృష్ణ



వైరా,డిసెంబర్23,ప్రభాతవార్త:

వైరా గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షురాలు వుంద్రు వరలక్ష్మి ఆధ్వర్యంలో శనివారం లయన్ కంటి హాస్పిటల్ నందు ప్రతి సంవత్సరం నిర్వహించే సెమీ క్రిస్మస్ వేడుకల్లో భాగంగా 75 మందికి పేద వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. చిరు వ్యాపారి అయిన ముత్యంకు జీవనోపాధి నిమిత్తం నాలుగు చక్రాల బండిని అందించారు. ఈ సందర్భంగా ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళికజష్ణ మాట్లాడుతఊ 75మంది నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ ఈ పండుగని ప్రపంచంలో అతి పెద్ద పండుగని వచ్చిన వారికి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కులాలకు, మతాలకు అతీతంగా లయన్స్ క్లబ్‌లు పనిచేస్తున్నాయని, హిందువులు, ముస్లీంలు, క్రైస్తవులు జరుపుకునే ప్రతి పండుగలను గౌరవిస్తూ అనేక కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఆర్థిక సహాయం అందించిన వుంద్రు శ్యామ్‌బాబు దంపతులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిఎంటి కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, ఉమెన్స్ కోఆర్డినేటర్ కొమ్మినేని భారతి, ఆర్‌సి లగడపాటి ప్రభాకర్‌రావు, జెడ్‌సి డాక్టర్ శ్రీధర్‌గౌడ్, తోటకూర శ్రీకాంత్, గంగవరపు కిషన్, వుయ్యూరు రామకృష్ణ, కె.గోపి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 108 పర్యాయములు విష్ణుసహస్ర నామార్చన

గార్ల, డిసెంబర్23 ప్రభాతవార్త:

గోదాదేవి సమేత శ్రీలక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో స్వామివారికి, అమ్మవారికి భక్తులు 108సార్లు విష్ణుసహస్ర నామార్చన భక్తశ్రద్ధలతో ఘనంగా నిర్వహింఆచరు. శనివారం ఏకాదశి ముక్కోటి పర్వధినాన్ని పురష్కరించుకొని కాండూరి లక్ష్మీనారాయణ చార్యులు ఉత్తరద్వార దర్శనం ఏర్పాటు చేశారు. ప్రముఖులు కమల్‌కుమార్ అగ్రవాల్ దంపతులు సమర్పించిన పూలమాలలతో ఉత్తరద్వారాదర్శన మండపానికి స్వామి, అమ్మవారలను అలంకరించారు. పెంటేల నాగేశ్వరరావు దంపతులు స్వామి, అమ్మవారలకు పట్టువస్త్రాలు సమర్పించగా భక్తజన మండలి జక్కుల పాండురంగారావు, బృందం, భక్తులు 108పర్యాయములు విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం భక్తిగా జపించారు. కందునూరి ఉపేందర్ అరుణ దంపతులు పూజాకార్యక్ర మంలో భోగం సమర్పించి పులిహోర ప్రసాదం భక్తులకు పంచిపెట్టారు.

ఈకార్యక్రమంలో పుల్లఖండం సతీష్‌కుమార్ దంపతులు, పుల్లఖం డం విద్యాసాగర్ దంపతులు, కొండ్లే నరసిం హారావు దంపతులు, పుల్లఖండం వెణుమాదవ్ కవిత దంపతులు, వేమిశెట్టి శ్రీనివాస్, కవిత దంపతులు, పబ్బిశెట్టి రంగారావు తరంగణి దంపతులు, లింగాల లావణ్య, కరుణమ్మ, భద్రమ్మ, ఎడ్లయాదమ్మ, కందునూరి కవిత, పొట్టబత్తిని విజయలక్ష్మీ, లక్ష్మిశెట్టిసరిత, కాండూరిలక్ష్మీ, కందునూరి గీత, పాల్గొన్నారు.

## దేవాలయాలకు బారులు తీరిన భక్తులు



అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 23 ప్రభాతవార్త

అశ్వారావుపేట మండల వ్యాప్తంగా శనివారం ఆత్యాధ్మిక శోభ సంతరించుకుంది. వైకుంఠ ఏకాదశి పురష్కరించుకొని తెల్లవారుజామున స్థానిక శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దే వాలయంలో, పాత రామాలయం, దాసాంజనేయ స్వామి దేవాలయంలో భక్తులకు ఉత్తర ద్వార దర్శనం నిర్వహించారు. అనేక మంది భక్తులు స్వామివార్లను దర్శించుకోవడం జరిగింది. వైకుంఠ ఏకాదశి నేపథ్యంలో స్థానిక వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో గీతీ జయంతి కార్యక్రమాన్ని జరిపారు. అనంతరం తీర్థప్రసాదాలను అందజేశారు.

## నేరాలు-దారుణాలు

## జాతీయ యువజన ఉత్సవాల్లో గురుకులం విద్యార్థులు



వైరా,డిసెంబర్23,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర గురుకుల విద్యాలయంలో కళాశాల బాలికల వైరా విద్యార్థులు 27వ జాతీయయువజన ఉత్సవాలు సందర్భంగా జిల్లా స్థాయి యువజన ఉత్సవాల్లో ఖమ్మంలో భక్త రామదాసు కళాక్షేత్రంలో విద్యార్థులు బహుమతులు గెలుచుకున్నారు. మార్తమ్మ జానపద గేయం వైష్ణవ అష్టకళ ప్రతిభ బహుమతి కుమారి ఫొటోగ్రాఫి ప్రతిభ బహుమతి సోనాశృతి దక్కించుకుంది. జానపద గేయం తృతీయ బహుమతి సింధుజ హస్తకళ తృతీయ బహుమతి నిహారిక అందుకుంది. ఫొటోగ్రాఫిలో ద్వితీయ బహుమతి అనుష్క అందుకుంది. జానపద నృత్యంలో తృతీయ బహుమతి నందిని ప్రధమ బహుమతి పొందిన విజేతలు జనవరి 24న రాష్ట్రస్థాయి హైదరాబాద్ ఉత్సవాల్లో పాల్గొంటారని తెలిపారు. గెలుపొందిన విద్యార్థులను ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



వైరా,డిసెంబర్23,ప్రభాతవార్త:

వైరా మండలంలోని స్నానాల లక్ష్మీపురం గ్రామంలో డిసిఎంఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ మాట్లాడుతూ ధాన్యం అమ్మకం విషయంలో రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని,ప్రతి రైతు తమ పంటను నిబంధనలు పాటించి ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించే ధానయం కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి అమ్ముకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శీలం వెంకటనర్సిరెడ్డి, బొర్రా రాజశేఖర్, దొడ్డా పుల్లయ్య, సూతకాని జైపాల్, లక్ష్మీపురం సర్పంచ్ రామారావు, ఉప సర్పంచ్ మల్లు రామకృష్ణ, నూతి వెంకటేశ్వరరావు, చిట్టిమోతు వెంకటాచారి, పొదిలి హరినాథ్, మట్టూరి వెంకటేశ్వరరావు, మచ్చా బుజ్జి, మట్టూరి నాగేశ్వరరావు, మిట్టపల్లి నాగి, చప్పిడి వెంకటేశ్వర్లు, చింతనిప్పు మాధవరావు, శీలం నాగిరెడ్డి, బిడికె.రత్నం, శ్రీరామనేని తిరుపతిరావు, పమ్మి అశోక్, పెద్దప్రోలు లక్ష్మయ్య, స్థానిక వార్డు సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు



అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 25 ప్రభాతవార్త

మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో గల శ్రీ కోదండరామ రమాసహిత సత్యనారాయణ స్వామివార్ల ఆలయ ప్రాంగణంలో శనివారం సత్యనారాయణ స్వామి వ్రతాలు ఘనంగా జరిగాయి. శ్రీశ్రీ ముక్కోటి ఉత్సవముల నేపథ్యంలో వైకుంఠ ఏకాదశి పర్వదినం పురష్కరించుకొని నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా ఆలయ ప్రాంగణంలో ఉదయం నుండి ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిపారు. అనంతరం భక్తుల జనసందోహం మధ్య పురోహితల ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను భక్తిశ్రద్ధలతో జరిపారు. అనంతరం తీర్థప్రసాదాలను అందజేశారు.




# కారు స్టీరింగ్ మీవద్ద ఉన్నప్పుడు కరెంట్ సమస్య గుర్తుకు రాలేదా..?

**-అసెంబ్లీలో అక్బరుద్దీన్ వ్యాఖ్యలు హాస్యాస్పదం**

**-కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహిముద్ ఖాన్**

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



కారు స్టీరింగ్ ఎంఐఎం పార్టీ చేతిలో ఉన్నప్పుడు ఎంఐఎం పార్టీ శాసనసభ పక్ష నేత అక్బరుద్దీన్ ఎవైసీకి పాతబస్తీలో కరెంటు సమస్య గుర్తుకు రాలేదా అని కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహిముద్ ఖాన్ ప్రశ్నించాడు. శనివారం మహిముద్ ఖాన్ పత్రికా ప్రకటనలో ఈ విధంగా పేర్కొన్నారు. గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీతో అంట కాగి ఈరోజు కరెంటు సమస్యపై అసెంబ్లీలో అక్బరుద్దీన్ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. గత ప్రభుత్వంలో ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు అసదుద్దీన్ ఓవైసీ షాడో సిఎంల వ్యవహరించాలని పాతబస్తీని ఇస్తాంబుల్ చేస్తామని నాటి సీఎం కేసీఆర్ మాటిచ్చినప్పటికీ ప్రగతి భవన్‌కు పదుల సార్లు వెళ్లిన ఓవైసీలకు సిఎం కేసీఆర్ కనిపించలేదా లేక పాతబస్తీ అభివృద్ధిని విస్మరించారా అర్థం కావడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రోటీన్ స్పీకర్‌గా అక్బరుద్దీన్ ఓవైసీకి గౌరవప్రదంగా అవకాశం కల్పించినప్పటికీ నిండు శాసనసభలో మానకొండూరు ఎమ్మెల్యే ఖమ్మం పల్లి సత్యనారారాయణ ఉద్దేశించి ఓ బచ్చా అని అనడం అక్బరుద్దీన్ ఓవైసీ అవగాహన రాహిత్యానికి నిదర్శనం అన్నారు. కవ్వంపల్లి సత్యనారాయణ మానకొండూరు ఎమ్మెల్యేగా గెలవడానికి గత 20 సంవత్సరాలుగా ప్రజల మధ్య ఉండి ప్రజా సమస్యల పరిషాన్కరం కోసం అలు పెరగకుండా కృషి చేసి మానకొండూరు నియోజకవర్గం ప్రజల మన్ననలు పొంది ఆత్మాభిమానంతో గెలిచారని అక్బరుద్దీన్ ఓవైసీ మాదిరిగా దొంగ ఓట్లతో రిగ్గింగ్ చేసి గెలవలేదన్నారు. నిండు శాసనసభలో దళిత ఎమ్మెల్యేను ఉద్దేశించి బచ్చా అనడం కించపరచడమేనని, తక్షణమే అక్బరుద్దీన్ ఓవైసీ తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడుతుందని హెచ్చరించారు.

# కల్పవృక్ష నరసింహ సాలగ్రామ మూర్తిని దర్శనం కొరకు పోటెత్తిన భక్తజనం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త:

భద్రాద్రి దివ్య క్షేత్రం సమీపంలోని అహోబిలమఠంలో కొలువైన గో గోవింద కల్ప వృక్ష నరసింహసాల గ్రామ ఆశ్రమంలో వైకుంఠ ఏకాదశి వేడుకలను పురస్కరించుకొని గోవిందుని దర్శనం కొరకుసుదూర ప్రాంతాల నుండి వచ్చిన ఎంతో మంది భక్తులు కల్పవృక్ష నరసింహ సాలగ్రామ మూర్తిని దర్శనం చేసుకోవడం జరిగింది. ఎన్నడూ లేని రీతిలో సుదూర ప్రాంతాల నుండి అశేష భక్తజనం రావడంతో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ కృష్ణ చైతన్య స్వామి మాట్లాడుతూ.. రాఘవునితో పాటుగా నరసింహున్ని దర్శనం చేసుకుని భక్తజనులు పులకించిపోయారని, సుదూర ప్రాంతాల నుండి వచ్చిన ఎంతోమందికి సంస్థ ఆధ్వర్యంలో వసతి భోజన సౌకర్యాలను కల్పించినట్లు తెలిపారు. అలానే శనివారం ఉదయం వైకుంఠ ద్వార దర్శన భాగ్యాన్ని భక్తులకు కల్పించడం మా భాగ్యమని, ఇంతమందికి సేవ చేసుకునే అదృష్టాన్ని కల్పించిన దేవదేవుడు ఆ లక్ష్మీనారసింహుని ఆశీస్సులు సంపూర్ణంగా ప్రతి ఒక్కరికి కలగాలని అన్నారు. నూజివీడు, గుంటూరు నుండి వచ్చిన కోలాట భజన బృందాల వారితో ప్రాంగణమంతా రామనామంతో మారుమ్రోగిపోయింది. ఎంతో మంది భక్తులు భజనలు కీర్తనలతో రామయ్య త్రండిని వేడుకుంటూ ముక్కోటి వేడుకలు నిర్వహించడం జరిగింది. భక్తులకు, యాత్రికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నృసింహ సేవా వాహిని సభ్యులు వాలంటీర్లుగా సేవలను అందించి రామయ్య సేవలో పాల్గొన్నారు.

# పర్ణశాలలో ఉత్తర ద్వారం ద్వారం దర్శనమిచ్చిన రామయ్య

**-రామయ్యను దర్శించుకుని పరవశించిన భక్తులు**

**-పర్ణశాలకు పోటెత్తిన యాత్రికులు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

భద్రాచలం దేవస్థానానికి అనుబంధంగా ఉన్న దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో శ్రీసీతారామచంద్రస్వామి వారు శనివారం ఉత్తరద్వారం ద్వారా భక్తులకు దర్శనమిచ్చారు. వైకుంఠ ఏకాదశి ఉత్సవాల్లో భాగంగా దేవాలయ తలుపులు రాత్రి 1 గంటకు తెరిచి సుప్రభాతం, తిరువారాధన, పంచామృతాభిషేకం, మూలవరులకు నూతన పట్టువస్త్రాలంకరణ, ధనుర్మాసాన్ని పురస్కరించుకుని 18వ పాశురాన్ని స్వామి వారికి విన్నవించారు. విశేష ప్రసాద నివేదన కార్యక్రమాన్ని వేదపండితులు శాస్త్రయుక్తంగా నిర్వహించారు. ఉత్సవ మూర్తులకు తిరుమంజనం, పట్టు వస్త్రాలంకరణ చేసి దేవాలయ ఉత్తర ద్వారం ద్వారా స్వామి వారిని గరుఢ వాహనంపై కూర్చోబెట్టి తెల్లవారుజామున 5 గంటలకు, భక్తులకు స్వామి వారిఉత్తర ద్వార దర్శనం కోసం ఉత్తరద్వారాన్ని తెరిచారు. ఉత్తరం ద్వారా దర్శనమిస్తున్న స్వామి వారిని పలువురు భక్తులు, మండల అధికారులు, దేవాలయ అధికారులు, స్వామి వారిని దర్శించుకున్నారు. ఆనందపరవశంతో స్వామి వారి ఉత్తర ద్వార దర్శన భాగ్యం కలిగిందని, పరవశించిన భక్తులు జై శ్రీరామ్ జైజై శ్రీరామ్ అనే నినాదాలతో భక్తి భావంతో పులకరించారు. ఉదయం 5 గంటల నుండి 6 గంటల వరకు స్వామి వారు ఉత్తరద్వారం ద్వారా భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం స్వామివారికి తిరువీధి సేవా నిర్వహించి ప్రధాన ద్వారం



గుండా ఆలయంలోనికి తోడ్కొని వెళ్ళారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం తహసిల్దార్ చంద్రశేఖర్‌రావు, మణుగూరు ఎంపీడీవో చంద్రమౌళి, దుమ్ముగూడెం ఎంపీడీవో జీ.ముత్యాలరావు, సీ.ఐ దోమల రమేష్, దేవాలయ అధికారులు ఏఈవో శ్రావణ్‌కుమార్, అనిల్‌కుమార్, పర్ణశాల దేవాలయ సూపరింటెండెంట్ కిషోర్, జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, ఆలయ అర్చకులు శేషం కిరణ్‌కుమారాచార్యులు, అమరవాది శ్రీకాంత్ కృష్ణమాచార్యులు, పర్ణశాల గ్రామపంచాయతీ సర్పంచ్ తెల్లం వరలక్ష్మి, ఇరిగేషన్ శాఖ అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, విద్యుత్ శాఖ అధికారులు, పర్ణశాల వైద్యశాఖ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

**-వైకుంఠ ఏకాదశి విశిష్టత**

సూర్యుడు ఉత్తరాయానికి మారే ముందు వచ్చే శుద్ధ ఏకాదశినే వైకుంఠ ఏకాదశి లేదా ముక్కోటి ఏకాదశి అంటారు. వైకుంఠ ఏకాదశి మంచి రోజు కాబట్టే శ్రీకృష్ణుడు అర్జునుడికి గీతపదేశం ఈ రోజునే చేశాడని పురాణాలు చెప్తున్నాయి. ఈ రోజున శ్రీమహావిష్ణువు, ముక్కోటి దేవతలతో భూలోకానికి దిగి వచ్చి భక్తులకు దర్శనం ఇస్తాడని భక్తుల ప్రగాఢ నమ్మకం. మూడు కోట్ల ఏకాదశిలతో సమానమైన వైకుంఠ ఏకాదశి మార్గశిర మాసం శ్రీమహావిష్ణువుకు అత్యంత ప్రీతిపాత్రమైంది. శ్రీరంగ నాథుడిగా అవతరించిన శ్రీహరిని గోదా దేవీ ధనుర్మాసంలో భక్తితో పూజించి తన భర్తగా పొందింది. రోజుకో పాశురంతో శ్రీమన్నారాయణుడిని స్తుతించిన గోదాదేవి ఆయన్ని ప్రసన్నం చేసుకుంది. పుష్యమి మాసంలో వచ్చే శుక్లపక్ష ఏకాదశిని వైకుంఠ ఏకాదశి అని, ముక్కోటి ఏకాదశి అని పిలుస్తారు. ఉత్తర ద్వారంలో స్వామి వారిని దర్శించుకోవాలని భక్తులు ఎంతో ఆరాట పడతారు. శ్రీమహావిష్ణువుకు నెలవైన వైకుంఠంలోని వాకిళ్ళు ఈ రోజునే తెరుచుకుంటాయి కాబట్టి దీనిని వైకుంఠ ఏకాదశిగా పిలుస్తారు. దక్షణాయం ప్రారంభం ఆషాఢ శుద్ధ ఏకాదశి నాడు పాలకడలిలో యోగ నిద్రకు ఉపక్రమించిన నారాయణుడు కార్తీక శుద్ధ ఏకాదశి రోజున మేల్కొంటాడు. ఇలా మేల్కొన్న స్వామిని దర్శించుకోవడానికి పుష్యమాస శుక్లపక్ష ఏకాదశి నాడు ముక్కోటి దేవతలు వైకుంఠానికి చేరుకుంటారు. అందుకే దీనిని ముక్కోటి ఏకాదశి అని కూడా పిలుస్తారు. దక్షిణాయంలో చనిపోయిన పుణ్యాత్ములకు ఈ రోజునే స్వర్గంలోకి ప్రవేశించే అవకాశం కలుగుతుంది. కాబట్టి దీనిని స్వర్గ ద్వార ఏకాదశి అని కూడా అంటారు. సూర్యుడు ఉత్తరాయన పుణ్యకాల ప్రవేశానికి ఉత్తరం ద్వారా శుభ సంకేతం ముక్కోటి ఏకాదశి నాడు తెల్లవారుజాము నుండే సూర్యుడు ఉత్తరాయణ పుణ్యకాలంలో ప్రవేశిస్తాడు. ఆ సమయంలో స్వామి వారి దర్శనం కోసం దేవాలయాల వద్ద భక్తులు వేచి ఉంటారు. వైకుంఠ వాకిళ్లు తెరుచుకునే పర్వదినమైన ముక్కోటి ఏకాదశి నాడు ఆ మహావిష్ణువు గరుఢ వాహనంపై మూడు కోట్ల దేవతలతో భూలోకానికి వచ్చి భక్తులకు దర్శనమిస్తాడనే పురాణ గాథలు చెప్తున్నాయి. అందుకు భక్తులు ముక్కోటి రోజున స్వామి వారిని దర్శించుకుంటే ముక్కోటి దేవతల దర్శనం కలిగినట్లు భావించి పరవశించిపోతారు.

# గురుకులం ఐదో తరగతి ప్రవేశాల పోస్టర్ ఆవిష్కరించిన ఐటీడీఏ పీఓ

భద్రాచలం ప్రభాతవార్త:



తెలంగాణ సెట్ ఫిఫ్త్ క్లాస్ కామన్ ఎంట్రన్స్ టెసస్ట ఎస్సీ, ఎసీన, బీసీ, జనరల్ గురుకుల ప్రవేశాల పోస్టర్‌ను భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్ట అధికారి ప్రతీక్ జైన్ శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీఓ మాట్లాడుతూ.. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ గురుకులాల్లో 5వ తరగతిలో ప్రవేశానికై ఫిబ్రవరి 11న ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు. జనవరి 6వ తేదీలోగా ఆన్లైన్‌లో తమ దరఖాస్తులు సమర్పించుకోవాలని పిఓ సూచించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఏపీవో జనరల్ హెచ్.డేవిడ్ రాజ్, గిరిజన గురుకుల ప్రాంతీయ సమన్వయ అధికారి టివి రాజ్, భద్రాచలం గిరిజన గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ ఎం.దేవదాసు, కృష్ణ సాగర్, లెక్చరర్ వై.గామయ్య, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# రామభక్తులకు ప్రసాదాల పంపిణీ

భద్రాచలంఅర్భన్, ప్రభాతవార్త:

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి ఉత్తర ద్వార దర్శనం కొరకు వచ్చే భక్తుల నిమిత్తం పట్టణంలోని తాతగుడి సెంటర్ గోవిందరాజ స్వామివారి ఆలయంలో భక్త బృందం సభ్యులు రూ.50వేల ఖర్చుతో ప్రసాదాల పంపిణీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. చక్కెర పొంగలి, పులిహోరలను ముక్కోటికి విచ్చేసిన దాదాపు 4 వేల మంది భక్తులు, యాత్రికులకు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు బిర్రు సుధాకర్, బచ్చు ప్రసాద్, వెంకట సుబ్బారావు, శ్రీనివాస్, సురేంద్ర, కృష్ణ, సాకేత్ తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ కార్యాలయంలో క్రిస్మస్ కానుకల పంపిణీ

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రైస్తవ కుటుంబాలకు క్రిస్మస్ కానుకల పంపిణీకి రాష్ట్రం మొత్తం సిద్ధం చేసింది. ఈ క్రమంలో బూర్గంపహాడ్ మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన క్రైస్తవులకు క్రిస్మస్ కానుకలను శనివారం మండల తహసిల్దార్ కార్యాలయంలో పంపిణీకి సిద్ధం చేశారు. ముందుగా దేవుని వాక్యముతో ఫాస్టర్ ద్వారా ప్రార్థనలు తలపించిన అనంతరం తహసిల్దార్ తిరుమల చారి ఆధ్వర్యంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ తిరుమల చారి క్రిస్టియన్‌లకి సెమీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సిరిపురం స్వప్న, జెడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత అదేవిధంగా డిప్యూటీ తహసిల్దార్ రామ్ నరేష్, ఆర్ఐలు నర్సింహారావు, ముత్యయ్య మండల ఫాస్టర్‌లు ఆశీర్వాదం, జాన్ రాజ్, బెన్ని, దాసు వారి ఫాస్టర్ బృందం అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు మహమూద్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ బూర్గంపహాడ్ టౌన్ అధ్యక్షులు ఎం.నాగరాజు, పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## దళితుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉంది: రాగమయి



*తల్లాడ, డిసెంబర్ 23, ప్రభాతవార్త*

దళితుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. శనివారం రాత్రి స్థానిక రైతు వేదికలో తహశీల్దార్ రవికుమార్ అధ్యక్షతన క్రిస్టియన్ సోదరులకు క్రిస్మస్ కానుకలు అందజేసిన అనంతరం



శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ క్రిస్టియన్ సోదర సోదరీమణులను తొలిసారిగా కలవడం కోసం తల్లాడ రావడం జరిగిందని, ఈ సందర్భంగా వారు చూపిన ఆప్యాయత అమోఘం అని కొనియాడారు. యేసు చూపిన బాటలో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని, ప్రజలు క్రిస్టమస్ పండుగను సుఖశాంతులతో జరుపుకోవాలని కోరారు. కార్యక్రమంలో గిర్దావర్ భాస్కర్, సర్పంచ్ పొట్టేటి సంధ్యారాణి, దగ్గుల రఘుపతిరెడ్డి, సరికొండ లక్ష్మీపద్మావతి, దుండేటి వీరారెడ్డి, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, తుమ్మలపల్లి రమేష్, వడ్డే రామారావు, గోవిందు శ్రీను, పొట్టేటి జనార్ధన్‌రెడ్డి, కొమ్మినేని వెంకటేశ్వర్లు, వేమిశెట్టి నాగన్న, మీర్జా మైబు, చల్లా తిరుమలాదేవి, మారెళ్ళ మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## రాపత్తు ఉత్సవాలు వైభవోపేతంగా ప్రారంభం



*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త ::*

శ్రీ సీతారామచంద్రస్వామివారి దేవస్థానంలో వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలలో భాగంగా శనివారం రాత్రి 8 గంటల నుండి శ్రీనమ్మాళ్వా రుల పరమపదోత్సవాలు(రాపత్తు ఉత్సవాలు) ప్రారంభమయ్యాయి. భక్తుల జయ జయ ధ్వానాల నడుమ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో వివిధ మండపాల వద్దకు పయనమై ప్రత్యేక సేవలు పొందుతారు. శనివారం శ్రీ రామరక్ష మండపలు(ఏఎస్‌పి బంగళా), 24వ తేదీ ఆదివారం హరిదాస మండపం (శ్రీఅంబా సత్రం), 25వ తేదీ సోమవారం శ్రీగోకుల మండపము (శ్రీకృష్ణాలయము), 26వ తేదీ మంగళవారం శ్రీ గోవింద మండపం (తాతగుడి), 27వ తేదీ బుధవారం శ్రీదమ్మక్క మండపం (పురుషోత్త పట్నం),28వ తేదీ గురువారం పునర్వసు మండపము, 29వ తేదీ శుక్రవారం శ్రీరామదాస మండపము (రెవెన్యూ కార్యాలయం), 30వ తేదీ శనివారం విశ్రాంతి మండపం, దొంగల దోపోత్సవం, శ్రీకల్కి అవతారం నిర్వహించనున్నట్లు వైదిక కమిటీ తెలియజేసింది. అదేవిధంగా 31వ తేదీ ఆదివారం శ్రీరామదూత మండపం (శ్రీఅభయాంజనేయ స్వామి వారి ఆలయం), జనవరి 01,2024న సోమవారం రాత్రి నమ్మాళ్వార్ పరమప దోత్సవం, రాపత్తు, శాత్తుముఱై (చిత్రకూట మండపం), 02వ తేదీన మంగళవారం నృసింహదాస మండపం (పంచాయతీ కార్యాలయం) నందు జరుగుతాయి.

### ఏఎస్పి కార్యాలయంలో రాపత్తు ఉత్సవం

రాపత్తు ఉత్సవాలలో భాగంగా మొదట శనివారం శ్రీరామరక్షా మండపం (ఏఎస్పీ కార్యాలయం)లో వైభవోపేతంగా జరిగింది. ఏఎస్పి పరితోష్ పంకజ్, పట్టణ సీఐ పింగళి నాగరాజు రెడ్డి,ఎస్సైలు పీ.వీ.ఎన్. రావు, విజయలక్ష్మి, అధికారులు సాంప్రదాయ దుస్తులు ధరించి చంద్ర ప్రభవాహనాన్ని మోస్తూ దేవస్థానం నుండిభక్తుల కోలాటాలు,జయజయ ధ్వానాల నడుమ శ్రీ సీతారామలక్ష్మణులను తీసుకునివచ్చారు. రాపత్తు ఉత్స వాన్ని వీక్షించడానికి వచ్చిన భక్తులందరికీ ప్రసాద నివేదన చేశా రు. ఆది వారం హరిదాస మండపం(అంబాసత్రం) వద్ద రాపత్తు ఉత్సవం జరగనుంది.

## సీతంపేటలో దుప్పట్లు, పరీక్ష ప్యాడులు పంపిణీ



*చింతకాని,డిసెంబర్ 23, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని సీతంపేట గ్రామంలో అంబేద్కర్ స్వచ్ఛంద సంస్థ సేవ అధ్యక్షులు శెట్టిపోగు నాగరాజు ఆధ్వర్యంలో వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు దుప్పట్లు, విద్యార్థులకు పరీక్ష ప్యాడులు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సబ్ ఇన్స్పెక్టర్ రాజేందర్, ప్రముఖ వైద్యులు డా॥ కోట రాంబాబులు హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తున్న శెట్టిపోగు నాగరాజును అభినందించారు. అంబేద్కర్ సేవ సంస్థకు సబ్ ఇన్స్పెక్టర్ రూ. 5వేలు విరాళంగా అందజేశారు. ఇన్స్పెక్టర్ రాజేందర్ అంబేద్కర్ సేవ సంస్థ అధ్యక్షులు సన్మానించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ నారపోగు కొండల్‌రావు, ఎంపీపీ కోపూరి పూర్ణయ్య, కన్నెబోయిన సీతారామయ, పాము నాగేశ్వరరావు, కొత్తపల్లి బసవయ్య, గుండ్ల రాంబాబు, వెంకట్రావు, బిక్షం, బుర్ర కోటేశ్వరరావు, బుర్ర వీరబాబు, శాంతయ్య, కసిమాల బాబురావు, పంబ శ్రీను, శ్రీనాథ్, యేసు, నవీన్, అవ్వల బాబు, నానయ్య, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చేతి పంపు ప్రారంభోత్సవం



*చింతకాని, డిసెంబర్ 23, ప్రభాతవార్త :*

మండల పరిధిలో చింతకాని గ్రామంలో క్రీస్తు సంఘం చర్చి నందు ఖమ్మం పట్టణానికి చెందిన గ్రేస్ సోషల్ సర్వీస్ సొసైటీ వారిచే చేతి పంపు నిర్వహించడం జరిగిందని క్రీస్తు సంఘం చర్చి పాస్టర్ వేముల ఆకాష్ తెలిపారు. ఈ సందర్భంగా ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.... గ్రేస్ సోషల్ సర్వీస్ సొసైటీ వారు చింతకాని మండలం చింతకాని గ్రామంలో క్రీస్తు సంఘం చిర్చి నందు ఒక బోరు బోనకల్ మండలం జానికిపురం గ్రామంలో ఒక పోరు సుమారు రూ. లక్ష వ్యయంతో ఈ కార్యక్రమంలో దాతలు జిఎస్ఎస్ సంస్థ వారు వేయించడం జరిగిందన్నారు. ఈ 2 గ్రామాలలో చేతి పంపులు వేయించడానికి సహకరించిన పాస్టర్ ఎర్నెస్ట్ పాల్ జాన్ నరేష్‌లకు చింతకాని గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ చేతిపంపు ప్రారంభోత్సవం చింతకాని జడ్పీఎస్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శర్మ చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ డేవిడ్ రాజ్ బ్రదర్ జె ప్రకాష్, గ్రామ పెద్దలు గడ్డం కోటేశ్వరరావు, తలారి లక్ష్మీనారాయణ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మెగా డిఎస్సీని ప్రకటించాలి

### ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

*బోనకల్, డిసెంబర్ 23, ప్రభాతవార్త*

ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేదల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించేందుకుగాను ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి మెగా డిఎస్సిని సత్వరం ప్రకటించేలా, ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు ప్రత్యేక ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)ను నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కోశాధికారి వల్లంకొండ రాంబాబు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. యుటిఎఫ్ మండలాధ్యక్షులు భూపతి ప్రీతం అధ్యక్షతన కాంప్లెక్‌నస కమిటీ ఎన్నిక శనివారం జరిగింది. నూతన ప్రభుత్వం ప్రజాస్వామ్య యుతంగా వ్యవహరించాలని, ఉద్యోగ, ఉపాధ్యాయల, శ్రామిక ప్రజల సమస్యలను సానుకూలంగా పరిష్కరించాలన్నారు. పిఆర్‌సిని సాధ్యమైనంత త్వరగా ప్రకటించాలని, ఉద్యోగ ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న బిల్లును విడుదల చేయాలని, ఒకటో తేదీన వేతనాలు చెల్లించేందుకు ప్రయత్నం చేయాలని కోరారు. బదిలీ అయి రీలీవ్ కాకుండా ఉన్న ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలని, పండిట్, పిఇటి పోస్టులను అప్‌గ్రేడ్ చేయాలని, కెజిబివి, గురుకుల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల కార్యదర్శి గుగులోత్ రామకృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు సదాబాబు మండల నాయకులు ఎంసిఆర్ చంద్ర ప్రసాద్, కె.రమేష్, పి.గోపాలరావు, పి.నర్సింహారావు, జి.చిన్న రంగారావు, టి.లక్ష్మి, సీనియర్ నాయకులు నాగ మహేష్, కోటేశ్వరరావు, వి.అరుణ కుమారి, ఆర్. మంజూష, కె.పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.




## క్రైస్తవ సహోదరులకు దుస్తులు పంపిణీ



*చింతకాని, డిసెంబర్ 23, ప్రభాతవార్త :*

క్రీస్తు జననం ప్రపంచ మానవాళికి సంతోషదాయకమని ఎంపీపీ కోపూరి పూర్ణయ్య కొనియాడారు. మండల కేంద్రమైన చింతకానిలో క్రీస్తు సంఘం చర్చి ఆధ్వర్యంలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలకు వారు హాజరైనారు. ఈ సందర్భంగా ఎంపీపీ పూర్ణయ్య మాట్లాడుతూ..... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రైస్తవులందరికి ఏసుక్రీస్తు జన్మధిన రోజున సంతోషంగా ఉండాలని సంకల్పంతో దుస్తులు పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రపంచంలో ఏసుక్రీస్తు పుట్టుక మనుషుల పాపంలో నుండి విముక్తి పొంది రక్షణ కలిగించేందుకు ఆయన సిలువలో కార్చినటువంటి పరిశుద్ధ రక్తంలో వారి పాలములన్నీ కడగబడినట్లు బైబిల్ ప్రవచనాలు చెబుతున్నాయని ఆయన అన్నారు. అనంతరం క్రైస్తవ సోదరులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రమేష్, ఎంపీడీవో తేల్లూరి శ్రీనివాసరావు, చింతకాని సొసైటీ డైరెక్టర్ కిలారి మనోహర్, సెవెంత్ డే చర్చి వ్యవస్థాపకులు పాస్టర్ డేవిడ్‌రాజ్, ఆయా గ్రామాల పాస్టర్లు క్రైస్తవ సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

## గౌడ్ సంఘం ఆధ్వర్యంలో ముక్కోటి పూజలు



*చింతకాని,డిసెంబర్ 23, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని మత్కపల్లి గ్రామంలో గౌడ్ సంఘం ఆధ్వర్యంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా తెల్లవారి జాము నుంచి భక్తులు అధిక సంఖ్యలో ఆలయాలను సందర్శించి పూజలు చేశారు. అర్చకులు పూజా కార్యక్రమం నిర్వహించి ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఖమ్మం ఎఎంసి మాజీ వైస్ చైర్మన్ మడుపల్లి భాస్కర్ గౌడ్, చింతకాని సొసైటీ డైరెక్టర్ ఉలవల రామారావు, నాయకులు కంచం కోటేశ్వరరావు, బండి ఉపేందర్, బండి రాంబాబు, బండి పుల్లారావు, గోదా వెంకన్న, బుల్లి కొండ, మధు, బొల్లికొండ వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యకు రూ.45లక్షల విలువ గల బంగారు తులసీ దళాలు వితరణ

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి కోయంబత్తూర్‌కు చెందిన బాలాజీ శారంద్ రూ. 45లక్షల విలువ గల 109 బంగారు తులసీ దళాలను కానుకగా సమర్పించారు. శనివారం శ్రీస్వామి వారి వైకుంఠ ఉత్తర ద్వార దర్శనాన్ని పురస్కరించుని ఉత్తరద్వార దర్శనం అనంతరం 565.46 గ్రాముల బంగారు తులసీ దళాలను దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవికు దేవస్థాన అధికారి కత్తి శ్రీనివాస్ సమక్షంలో అందజేశారు.




# ముక్కోటి ఏకాదశి సందర్భంగా పూజలు చేసిన ఎమ్మెల్యే

<u>చంద్రుగొండ, డిసెంబర్ 23 - ప్రభాతవార్త:</u>

చంద్రుగొండ మండలం మద్దుకూరు గ్రామానికి చెందిన నల్లమూతి రమణ ఆధ్వర్యంలో మద్దుకూరు శివారు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ దంపతులు చేతుల మీదుగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. తమ గెలుపును కాంక్షిస్తూ మండల నాయకులు రమణ తన విజయం సాధిస్తే తనతో పాటు ముక్కోటి ఏకాదశి సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేపడతామని మొక్కుకున్న మొక్కును తీర్చేందుకు శనివారం నాయకులు పూజలు చేశారు. బొజ్జా నాయక్, సారేపల్లి శేఖర్, ఏడుకొండలు, కొదుమూరి దయాకర్‌రావు, వినోద్, ద్రోణపల్లి చలపతిరావు, వెంకటేశ్వరరావు, గాదె శివప్రసాద్, ఇస్లావత్ రుక్మిణి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సెమీక్రిస్మస్ వేడుకలు

<u>చుంచుపల్లి, డిసెంబర్ 23 - ప్రభాతవార్త:</u>




మండలంలోని ధన్‌బాద్ పంచాయతీలో ఉన్న సెయింట్ జోసెఫ్ ఉన్నత పాఠశాలలో సెమీక్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రెవరెండ్ ఫాదర్ అమృత్‌రాజ్, ప్రిన్సిపాల్ బ్రదర్ రాజశేఖర్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ బ్రదర్ జార్జిరెడ్డి, బ్రదర్ అభిలాష్‌లు పాల్గొని కేక్ కట్ చేసి పండుగ విశిష్టతను వివరించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## త్రివేణిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

<u>లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 23 - ప్రభాతవార్త:</u>



స్థానిక లక్ష్మీదేవిపల్లిలోని త్రివేణి పాఠశాలలో క్రిస్మస్ వేడుకలను శనివారం నిర్వహించారు. చిన్నారులు ఏంజిల్స్, శాంతాక్లాజ్‌ల వేషధారణలతో పాటు కొత్తగూడెం సీఎస్ఐ మోడల్ చర్చి అలంకరణ ఆకట్టుకున్నాయి. విద్యార్థులు మంచి నడవడిక అలవర్చుకొని ఉన్నతమైన పౌరులుగా ఎదగాలని, మతమేదైనా మానవహితమే ప్రబోదిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్‌లు గొల్లపూడి వీరేంద్ర చౌదరి, జగదీష్, సీఆర్‌వో మురళీకృష్ణ, ప్రిన్సిపాల్స్ శ్రీనివాస్‌సింగ్, వైవీ సురేష్, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో క్రిస్మస్ వేడుకలు

<u>లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 23 - ప్రభాతవార్త:</u>



మండలంలోని శ్రీనగర్‌కాలనీ పంచాయతీ ఇందిరా నగర్ కాలనీ ప్రాథమిక పాఠశాలలో సెమీక్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారి బాలబాలికలు ఏసుక్రీస్తు జననం గురించి వారి వేషధారణతో వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం మేకల జ్యోతిరాణి, ఉపసర్పంచ్ లగడపాటి రమేష్, టీవీపీఎస్ అధ్యక్షుడు గుండపనేని సతీష్, ఎస్ఎంసీ చైర్మన్, తల్లిదండ్రులు, సభ్యులు పాల్గొన్నారు.



## బీఎంఎస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించండి

**- బీఎంఎస్ నేతలు మాధవ్ నాయక్, పవన్‌కుమార్**

<u>కొత్తగూడెం, డిసెంబర్ 23 - ప్రభాతవార్త:</u>



సింగరేణి కొత్తగూడెం కార్పొరేట్ సెంట్రల్ వర్క్‌షాప్‌లో కార్పొరేట్ ఉపాధ్యక్షుడు జీవీ కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన గేట్ మీటింగ్‌లో బీఎంఎస్ ప్రధాన కార్యదర్శి పవన్‌కుమార్, మాధవ్‌నాయక్‌లు పాల్గొని మాట్లాడారు. అత్యధిక మెజార్టీతో బీఎంఎస్‌ను గెలిపించాలని కోరారు. సింగరేణిలో కూడా మితిమీరిన రాజకీయ జోక్యంతోని సంస్థను మొత్తం కూడా గత రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థను ఏటీఎంగా మార్చిందని, దానిద్వారా సంస్థకు రావాల్సినటువంటి 27 వేల కోట్ల రూపాయల బకాయిలు పేరుకుపోయి సింగరేణి పరిస్థితి జీతాలు చెల్లించడానికి కూడా బ్యాంకుల చుట్టూ తిరగాల్సి వస్తోందని అన్నారు. ఇప్పుడు ఉన్న రాష్ట్ర ప్రభుత్వం మరి ఆ పాఈర్ట కారఇ్మక సంఘం ఏదైతే ఉందో దాన్ని గెలిపిస్తే కార్మికుల పరిస్థితి మరో మారు అదే విధంగా తయారవుతుందని అన్నారు. కాగడ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నరేంద్రబాబు, గుర్రం వెంకట్ రెడ్డి, కృష్ణారెడ్డి, ఊట్ల గణేష్, మారేపల్లి శ్రీనివాస్, వీరయ్య, సంగం చందర్, మోహన్, నాగేశ్వరరావు, శేఖర్, వీరకుమార్, హీరాలాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సింగరేణి డే వేడుకలు

**- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు**

<u>కొత్తగూడెం, డిసెంబర్ 23 - ప్రభాతవార్త:</u>

సింగరేణి బొగ్గు ఉత్పాదన సంస్థ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియంలో ఘనంగా నిర్వహించారు. దేశంలోనే బొగ్గు ఉత్పాదన సంస్థల్లో సింగరేణి నంబర్‌వన్ స్థానంలో ఉంది. ఉదయం జరిగిన వేడుకలను డైరెక్టర్ (పా) బలరాం, ఇతర డైరెక్టర్లు పాల్గొని ప్రారంభించారు. సింగరేణి పతాకాన్ని ఎగురవేసి బెలూన్లను ఎగురవేశారు. అనంతరం వివిధ డిపార్ట్‌మెంట్‌ల స్టాల్స్‌ను ప్రారంభించారు. అనంతరం రాత్రి జరిగిన ముగింపు వేడుకల్లో డైరెక్టర్లు కేక్ కట్ చేశారు. సీఎండీ శ్రీధర్ సందేశాన్ని చదివి వినిపించారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్లు, జీఎంలు, ఏజీఎంలు, డీవైజీఎంలు, అధికారులు, సిబ్బంది, ఉద్యోగులు, కుటుంబ సభ్యులు, పరిసర ప్రాంత ప్రజలు పాల్గొన్నారు.



## 10వ తరగతి విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణులయ్యేలా ప్రణాళికలు

**-ప్రత్యేక స్టడీ మెటీరియల్ రూపకల్పన**

**-ఆవిష్కరించిన ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్**

<u>భద్రాచలం ప్రభాతవార్త:</u>



గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబుతున్న ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 60 ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ గ్రేడ్ సాధించిన పిల్లలను దృష్టిలో పెట్టుకొని అత్యుత్తమ ర్యాంకులతో పాస్ అయ్యే విధంగా ప్రత్యేకంగా స్టడీ మెటీరియల్ రూపొందించడం జరిగిందని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి ప్రతీక్ జైన్ అన్నారు. శనివారం ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు నిష్టాతులైన ఉపాధ్యాయులచే రూపొందించిన సబ్జెక్టు టెక్స్టుబుక్కులను తన ఛాంబర్‌లో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాబోయే పదవ తరగతి పరీక్షలను దృష్టిలో పెట్టుకొని గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో, వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థుల నైపుణ్యాలను వెలికి తీసి పదవ తరగతిలో అత్యుత్తమ ర్యాంకులతో పాస్ అయ్యే విధంగా ఈ సబ్జెక్టు బుక్కులను రూపొందించడం జరిగిందని సంబంధిత హెచ్‌ఎంలు, వార్డెన్‌లు, తమ పరిధిలోని పాఠశాలల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపి ఈ సబ్జెక్టు బుక్కులను చదివే విధంగా కృషి చేయాలని, ఏమాత్రం అశ్రద్ధ చేసిన సంబంధిత ఉపాధ్యాయులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ముఖ్యంగా ఈ గ్రేడ్ సాధించిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, అందుకు సంబంధిత డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని, ఏసిఎంఓ, ఏటీడీఓ, పర్యవేక్షణ చాలా పగటిబందిగా ఉండాలని, ఏమాత్రం నిర్లక్ష్యం చేసిన పదవ తరగతి పరీక్షలలో గ్రేడ్ పడిపోయే ప్రమాదం ఉన్నందున, ఇప్పటినుండే స్టడీ అనేది ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని విద్యార్థులకు సబ్జెక్టు టీచర్లు పాఠాలు బోధించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణమ్మ, ఏసీ ఎంవో రమణయ్య, ఏటీడీఓ నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు విజయవంతం

**-జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల**

<u>భద్రాచలం ప్రభాతవార్త:</u>

అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించిన స్వామి వారి తెప్పోత్సవం, ఉత్తర ద్వార దర్శనం విజయవంతం కావడం పట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల హర్షం వ్యక్తం చేశారు. సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా నిర్వహించామని చెప్పారు. ఈ సందర్భంగా ఉత్సవాలు నిర్వహణలో జిల్లా యంత్రాంగానికి సహకరించిన భక్తులకు, పాత్రికేయులకు ధన్యవాదాలు తెలిపారు.

# టీబీజీకేఎస్ నుంచి ఐఎన్‌టీయూసీలో భారీగా చేరికలు

**- మంత్రి పొంగులేటి నాయకత్వంలో ఐఎన్‌టీయూసీ సంఘం ఘన విజయం సాధిస్తుంది**

**- కాంగ్రెస్ నేత తూము చౌదరి**



*కొత్తగూడెం, డిసెంబర్ 23 - ప్రభాతవార్త:* మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నాయకత్వంలో ఐఎన్‌టీయూసీ సంఘం ఘన విజయంసాధిస్తుందని కాంగ్రెస్ నాయకులు తూము చౌదరి,ఐఎన్‌టీయూసీ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శంకర్‌నాయక్ అన్నారు. విద్యానగర్‌కాలనీలో ఉన్న మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో టీబీజీకేఎస్ నుంచి ఐఎన్‌టీయూసీలో భారీగా చేరికలు జరిగాయని చెప్పారు. ఈ సారి జరిగే గుర్తింపు ఎఇన్నకల్లో ఖచ్చితంగా కార్మికులు ఐఎన్‌టీయూసీని గెలిపించుకోవాల్సి న బాధ్యత మనందరిపై ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సింగరేణి ఉద్యోగులకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని అన్నారు. కార్మిక సంఘంగా ఐఎన్‌టీయూసీని తప్పకుండా గెలిపించాలని అన్నారు. గతంలో ఉన్న కార్మిక సంఘం, బీఆర్ఎస్ పార్టీ చేసిన అన్యాయాన్ని, మోసాలను ఎండగట్టారు. కార్మికులకు న్యాయం జరగాలంటే ఐఎన్‌టీయూసీకి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో త్యాగరాజన్, ఆల్బర్ట్, సోమిరెడ్డి, ఎండీ రజాక్, తూము చౌదరి, ఆళ్ల మురళి, చీకటి కార్తీక్, నాగిరెడ్డి, జేబీ మోహన్, విజేందర్, గోపు కుమార్, చిలక రాజయ్య, గౌస్, చెరిపల్లి నాగరాజు, సత్తార్‌పాషా, సకినాల మధు, భీముడు, రాజశేఖర్, చిట్టిబాబు పాల్గొన్నారు.




## డీఏవీ పాఠశాలలో సెమీక్రిస్మస్ వేడుకలు

*పాల్వంచ, డిసెంబర్ 23 - ప్రభాతవార్త:*



పాల్వంచ కాంట్రాక్టర్స్ కాలనీలో ఉన్న శ్రీచైతన్య స్కూల్‌లో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు వివిధ వేషధారణలో పాఠశాలకు హాజరై సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ప్రిన్సిపాల్ ఇస్మాయిల్ కేక్ కట్ చేసి అందరికీ క్రీస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్ నాగేశ్వరరావు, సీ ఇంచార్జి నాగబాబు, ప్రైమరీ ఇంచార్జి వర్ధిని, పీపీటీ ఇంచార్జి శిరీష, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బొగ్గుగనుల వద్ద ఐఎన్‌టీయూసీ నాయకుల ప్రచారం

*కొత్తగూడెం, డిసెంబర్ 23 - ప్రభాతవార్త:*



సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని మైన్‌లు, పీవీకే 5 షాఫ్ట్, గౌతమ్‌ఖనిఓపెన్ కాస్ట్, ఏరియా వర్క్‌షాప్, ఆర్‌సీహెచ్‌పీ, స్టోర్స్, జీఎం కార్యాలయంలో ఐఎన్‌టీయూసీ నాయకులు ఎండీ రజాక్ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. ఈ నెల 27వ తేదీన జరగబోయే యూనియన్ ఎన్నికల్లో ఐఎన్‌టీయూసీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోపు కుమారసేక్వామి, చిలక రాజయ్య, చెరిపల్లి నాగరాజు, గౌస్, శనిగరపు శంకర్, ఎండీ సత్తార్‌పాషా, కుమార్, నటరాజ్, భీముడు, సకినాల సమ్మయ్య, చాట్ల రామారావు, పోశం శ్రీనివాస్, భరత్, రాజశేఖర్, చిరంజీవి, రమాకాంత్, అరికాల రమేష్, చిట్టిబాబు, కొమరయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పీవీ వర్ధంతి

*పాల్వంచ, డిసెంబర్ 23 - ప్రభాతవార్త:*



పాల్వంచపట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల రంగారావు ఆధ్వర్యంలో మాజీ ప్రధాని, బహుభాషా కోవిధుడు పీవీ నరసింహారావు వర్ధంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అయితా గంగాధర్, కొర్రాజుల విజయ్, భట్టు మురళి, యాకయ్య, అరిగె గోపీ, ఓలపల్లి రాంబాబు, చెరుకుపల్లి సూర్య, కిరణ్, వానపాకుల రాంబాబు, నగేష్, వేమా రాంబాబు, ప్రవీణ్, రావూఫ్ తదితరులు పాల్గొన్నారు.

## రామాలయ భజన మందిరంలో వైకుంఠ ఏకాదశి

*పాల్వంచ, డిసెంబర్ 23 - ప్రభాతవార్త:*



పాల్వంచలోని శ్రీరామాలయ భజన మందిరంలో వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని గరుడ వాహనం మీద శ్రీ సీతారామచంద్ర స్వామివారు ఉత్తర ముఖంగా భక్తులందరికీ కూడా దర్శన భాగ్యాన్ని కల్పించారు. తదుపరి ఆలయ ముఖమండపమున శేష వాహనంపై ధనుర్మాస వ్రత గోష్టి తదుపరి విశేష అర్చనా కార్యక్రమాలు జరిగాయి. వచ్చినర అశేష భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రజినికుమారి, ఆలయ మాజీ ధర్మకర్త చలువాది ప్రకాస్, వేద పండితులు గోపాలాచార్యులు, శ్రీనివాసాచార్యులు, ఆలయ సిబ్బంది కాశీ, శివ, నరసమ్మ, లెంక రాము, మేవారాం, పూనాం, స్వామివారి సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.



## జేవీఆర్‌వోసీలో ప్రచారం

*కొత్తగూడెం, డిసెంబర్ 23 - ప్రభాతవార్త:*

ఈ నెల 27వ తేదీన జరిగే గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో ఐఎన్‌టీయూసీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నాయకులు కోరారు. శనివారం ఏరియాలోని సత్తుపల్లిలో ఉన్న జేవీఆర్‌వోసీలో కార్మికులను కలుసుకొని ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఉపాధ్యక్షుడు ఆల్బర్ట్, బ్రాంచి సెక్రటరీ రాజేశ్వరరావు, సెక్రటరీ రామారావు, సీహెచ్‌పీ సెక్రరటరీ అల్లి రాఘవులు, సుబ్రహ్మణ్యం, శ్రీను, ప్రకాష్, చంద్రశేఖర్‌లు పాల్గొన్నారు.

## రామాలయంలో ఉత్తరద్వార దర్శనం

*కొత్తగూడెం, డిసెంబర్ 23 - ప్రభాతవార్త:*



ముక్కోటి వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని శనివారం తెల్లవారు జామున గౌతంపూర్‌లోని రామాలయంలో ఉత్తరద్వార దర్శనం కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని పూజలు చేశారు. భక్తులకు సకల సదుపాయాలు కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రవీందర్ పాల్గొన్నారు.

## కులమతాలకు అతీతంగా సమాజ సేవే క్రీస్తు మార్గం

**- డీసీఎంఎస్ వైస్ చైర్మన్‌కొత్వాల శ్రీనివాసరావు**

*పాల్వంచ, డిసెంబర్ 23 - ప్రభాతవార్త:*



కుల, మతాలకు అతీతంగా సమాజ సేవే ఏసుక్రీస్తు మార్గం అని డీసీఎంఎస్ వైస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. మున్సిపాలిటీ పరిధిఓలని కరకవాగులో ఉన్న గెత్సేమనె ప్రార్ధనా మందిరంలో సెమీ క్రిస్మస్ వేడుకలు వేడుకలు ఘనంగా జరిగాయి. పాస్టర్ దాసరి విజయరాజు ఆధ్వర్యంలో జరిగినవేడుకల్లో ఆయన పాల్గొని కేక్ కట్‌చేశారు. నిరుపేదలకు దుస్తులు పంపిణీ చేశారు. రెవరెండ్ డాన్నీ ఇస్మాయిల్, రవికుమార్, కాంగ్రెస్ నాయకులు నాగా సీతారాములు, ఎర్రంశెట్టి ముత్తయ్య, భట్టు మురళి, బూర్గుల బిక్షపతి, కందుకూరి రాము, ఉండేటి శాంతివర్ధన్, దారా చిరంజీవి, కొండలరావు, మధు, బానోత్ వినోద్, కస్పరాజ్, గోపీ తదితరులు పాల్గొన్నారు.

## టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో ప్రచారం

*కొత్తగూడెం, డిసెంబర్ 23 - ప్రభాతవార్త:*



ఈ నెల 27వ తేదీన జరగబోయే సింగరేణి ఎన్నికల్లో టీబీజీకేఎస్‌ను గెలిపించాలని 11మెన్ కమిటీ మెంబర్ కాపు కృష్ణ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. వీకే 7 షాఫ్ట్, 5 షాఫ్ట్, జీకేవోసీ, వర్క్‌షాప్‌లలో ప్రచారాన్ని నిర్వహించారు. బాణం గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని కోరారు. కూసన వీరభద్రం, జి.శ్రీనివాస్, గణేష్, గడప రాజయ్య, కోటి, రఫీ, మైన్ రాజేంద్రప్రసాద్, సాగర్, కార్మికులు పాల్గొన్నారు.

# దమ్మపేట సొసైటీ ఛైర్మెన్‌పై అవిశ్వాసం

## 9మంది డైరెక్టర్ల సంతకాలు
## ఇది అప్రజాస్వామికమంటున్న జోగిబాబు
## బిఆర్ఎస్‌లోనే భిన్నాభిప్రాయాలు

**అశ్వారావుపేట-ప్రభాతవార్త**

దమ్మపేట ప్రాధమిక సహకార పరపతి సంఘు అధ్యక్షులు రావు.జోగేశ్వరరావు మీద అవిశ్వాస తీర్మానానికి రంగం సిద్ధమైంది. ఈ సొసైటీలో ఉన్న 11మంది డైరెక్టర్లకు గాను.,9మంది అందుకు అనుకూలంగా సంతకాలు చేయడంతో ఇక పదవినుంచి దింపడం లాంఛనమంటున్నారు. ఇక్కడ వాస్తవానికి మొత్తం సభ్యుల సంఖ్య 13. ఐతే ఇద్దరు ఇదివరకే మరణించడంతో అది 11కి తగ్గింది. కాబట్టి అవిశ్వాసం నెగ్గుతుందని భవిస్తున్నప్పటికీ న్యాయస్థానపు దన్ను కూడా ఇక్కడ అడ్డుపడవచ్చుని ప్రచారం జరుగుతున్నది. 2019 ఫిబ్రవరి లో సహకార ఎన్నికలు జరిగినప్పుడు కూడా జోగిబాబు ఎన్నిక సజావుగా సాగలేదు. రకరకాల రాజకీయ జిమ్మిక్కుల మధ్యన ఆయన ఛైర్మెన్‌గిరి సాధించారు. నాటినుంచీ ఈ సీటు వివాదాలతోనే సాగింది. వంతులవారీ పదవీ పంపకాల ఒప్పంద నేపథ్యంలో మధ్యలో వేరొకరికి సీటుని ఇవ్వాల్సి వచ్చినప్పుడు కూడా జోగిబాబు చతురతముందు ఎదుటివారి పప్పులు ఉడకలేదు. ఒక దశలో నాటి ఎంఎల్ఎ మెచ్చా.నాగేశ్వరరావు స్వయంగా జోక్యం చేసుకున్న సందర్భం ఉన్నది. సూటిగా చెప్పాలంటే మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అండదండలు పుష్కలంగా ఉన్నకారణంగా పీఠాన్ని అంగుళం కూడా కదపలేకపోయారు. కాలం గిర్రున తిరిగింది. అనుకూలత ప్రతికూలతైంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడము.,ఓ కీలక స్థానం ఈవిషయంలో తన స్థాయిని దాటుకుని కూడా పంతం పట్టడంతో నిష్క్రమణ తప్పేట్టు లేదనేది సుస్పష్టం.

**ఇది అప్రజాస్వామికం : జోగిబాబు**

ఈ పర్యవసానాలపై శనివారం రాత్రి ఛైర్మెన్ జోగి ప్రభాతవార్తతో మాట్లాడారు. అవిశ్వాస తీర్మాన ప్రయత్నాలు నిజమన్నారు. ఐతే తన హయాంలో ప్రతీ రైతుకూ సేవలందించానని, పార్టీలకతీతంగా పనిచేశానని, కేవలం ఇక ఏడాది కాలం మాత్రమే ఉండగా ఇలాంటి పని చేయడం వారి విజ్ఞతకు తార్కాణమన్నారు. అధికారాలు మారినంత మాత్రాన హుందాతనాన్ని పోగొట్టుకోకూడదని, చౌకబారు ఆలోచనల వల్ల వీళ్ళే ప్రజలముందు పలుచన అవుతారని ఆయన ఎద్దేవా చేశారు.

**అవిశ్వాసంపై న్యాయ పోరాటం :**

ఇదిలా ఉండగా ఈ అవిశ్వాసంమీద న్యాయపోరాటానికి సిద్ధపడుతున్నట్లు ధృవపడని వార్తల ద్వారా తెలుస్తున్నది. చట్టంలో ఇందుకోసం కొన్ని వెసులుబాట్లు ఉన్నాయని, ఎట్టిపరిస్థితుల్లోనూ కోర్టులో ఉపశమనం దక్కి తీరుతుందని కూడా అంటున్నారు. ఏది ఏమైనా దమ్మపేటలో ఈ పర్యవసానం సంచలనానికి దారితీసింది.

# గడపగడపకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరవేస్తాం

**- సర్వమతాల సంక్షేమమే నా లక్ష్యం**
**- సుఖసంతోషాలతో క్రిస్మస్ జరుపుకోవాలి**
**- క్రిస్మస్ కానుకలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కూనంనేని**



**కొత్తగూడెం, డిసెంబర్ 23 – ప్రభాతవార్త:**

చట్టపసభలో ప్రజా గొంతుక వినిపించాలని ఆకాంక్షతో ఎమ్మెల్యేగా గెలిపించిన నియోజకవర్గం ప్రజల పక్షాన గళం విప్పుతానని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ భవన్‌లో ఏరఅ్పటు చేసిన క్రిస్మస్ కానుకల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాలొనగని నిరుపేద క్రైస్తవ కుటుంబాలకు కానుకలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలతో పాటు ఎన్నికల మేనిఫెస్టోలోని అంశాలు, పథకాలు ప్రతీ గడపకు చేరే విధంగా కృషి చేస్తానని అన్నారు. సర్వమతాల సంక్షమమే నా లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేయాల్సిన అవసరం ఉందని, అందుకోసం తనవంతు సహకారాన్ని అందిస్తానని అన్నారు. పండుగల సమయంలో పేద క్రిస్టియన్, ముస్లీం, హిందూ కుటుంబాలకు కానుకలు, పండుగ సామాగ్రి అందజేయడంతోనే సరిపెట్టుకోవద్దని, వారి జీవన స్థితిగతుల్లో మార్పులు తెచ్చేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. పేద క్రిస్టియన్ కుటుంబాలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పండుగను సుఖసంతోషాలతో జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ ఛైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, మున్సిపల్ ఛైర్మన్ కాపు సీతాలక్ష్మి, ఎంపీపీ బదావత్ శాంతి, ఆర్డీవో శిరీష, తహసీల్దార్ పుల్లయ్య, మైనార్టీ ఈడీ సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

# తాగునీరు కోసం మండల ప్రజలు విలవిల

**- వారం గడుస్తున్నా పట్టించుకోని అధికారులు**
**- ప్రజల దాహం తీరుస్తున్న సారేపల్లి**



**చంద్రుగొండ, డిసెంబర్ 23 – ప్రభాతవార్త:**

చంద్రుగొండ మండల ప్రజలు వారం రోజుల నుంచి తాగునీటి కోసం విలవిల్లాడుతున్నారు. మండలంలో ఉన్న అన్ని గ్రామ పంచాయతీలకు మిషన్ భగీరథ నీరుపైనే ఆధారపడి ఈ నీటిని అన్ని రకాలుగా వాడుతున్నారు. అలాంటిది గత వారం రోజుల నుంచి గ్రామాల్లో నీరు రాకపోవడంతో ప్రజలు గ్రామాల్లో ఉన్న చేతి పంపుల వద్ద క్యూ కడుతున్నారు. మరికొందరుకు ఆ అవకాశం కూడా లేకపోవడంతో బోర్లు ఉన్న ఇండ్ల నుంచి నీటిని మోసుకొస్తున్నారు. ఇంకా కొందరు మహిళలు ట్యాంకర్ల ద్వారా ఉచితంగా సరఫరా చేసే నీటి కోసం ఎదురుచూస్తూ ఆ నీటితోనే అవసరాలు తీర్చుకుంటూ రోజులు గడుపుతున్నారు. మండల ప్రజా ప్రతినిధులు కానీ పంచాయతీ పాలకవర్గం పట్టించుకున్న దాఖలాలే లేవు. ఇక ఎంపీడీవో, ఎంపీవో, స్థాయి అధికారులు ప్రజా ప్రతినిధులు పరిష్కరించాల్సిన అధికారులే అడ్రస్ లేరంటూ మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇంతకీ మండల ప్రజలందరికీ తాగునీరు ఎద్దడిపై ఆరా తీయగా చంద్రుగొండ మండలానికి వచ్చే మిషన్ భగీరథ ప్రరధాన పైప్‌లైన్ అయ్యన్నపాలెం జాతీయ రహదారి వద్ద పైప్‌లైన్ క్రాసింగ్ పైప్‌లైన్లు మరమ్మతులు గురి కావడంతో మండలంలోని అన్ని గ్రామంలో ఉన్న వాటర్ ట్యాంకులకు నీటిని సరఫరా చేసే ప్రధాన పైప్ కావడంతో మండల ప్రజలు తాగునీరు రాకతీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత నాలుగైదు రోజుల నుంఇచ ఆ మరమ్మతులు చేపడుతున్న కాకపోవడంతో ప్రధాన కారణం. జాతీయ రహదారి కావడంతో సంబంధిత అధికారులు సరిగా స్పందించకపోవడం అంటూ మిషన్ భగీరథ అధికారులు చెప్పుకొస్తున్నారు. హైవే అధికారులు అనుమతులు ఉంటేనే ఆ రోడ్డును తవ్వి మరమ్మతులు చేసేందుకు వీలు ంటుందని అన్నారు. శనివారం మరమ్మతులకు గురైనర పైప్‌లైన్ ప్రదేశాన్ని హైవే అధికారులు శనివారం సందర్శించినట్లు తెలుస్తుంది. ఒకవేళ అధికారులు అనుమతి ఇచ్చిన కనీసం మరో రెండు రోజులు మరమ్మతులు పడుతుందని తెలుస్తుంది. ఇదిలా ఉండగా ప్రపంచ యావత్తు జరుపుకునే క్రిస్మస్ పండుగ రేపే కావడంతో క్రైస్తవులు ఇండ్లను, చర్చీలను శుభ్రం చేసుకోవడంతో పాటు వ్యక్తిగత అవసరాలు కోసం నీరు ఎక్కువ అవసరం ఉండటంతో క్రైస్తవ సోదరులు మరింత ఆందోళన చెందుతున్నారు. ఇదిలా ఉండగా ఈ మరమ్మతులు కొన్ని నెలల నుంచి అధికారులందరికీ తెలిసిన విషయమై అయినా ఆ పనులు చేపట్టాలంటే కనీసం వారం పడుతుంది. అని కూడా తెలుసు.. అలాంటి మరమ్మతులు చేరపట్టే ముందు సంబంధిత అధికారులు ప్రత్యామ్నాయంగా ప్రజలకు నీటిని అందించేందుకు చర్యలు తీసుకోకపోవడంతో ఈ పరిస్థితి వచ్చిందని తెలఎస్తుంది. గత కొన్ని నెలల నుంచి మండలంలో ఎంపీడీవో, ఎంపీవో అధికారులు మండలాన్ని పట్టించుకోకపోవడంతో అన్ని గ్రామ పంచాయతీలలో చెత్తాచెదారం తిరిగి అస్తవ్యస్తంగా తయారైనవి. బ్లీచింగ్, వాటర్ ట్యాంకులు క్లీనింగ్ అన్ని మర్చిపోయి నామకార్ధంగా విధులు నిర్వహిసూనత సమయపాలన లేకుండా కొందరు కార్యదర్శులు ఇష్టం వచ్చినరప్పుడు రావడం, మధ్యాహ్నం కాకముందే ఇంటికి వెళ్లడం శరా మామూలేగా సాగుతుంది. గత కొద్ది రోజుల నుంచి రాష్ట్రంలో కరోనా మహమ్మారి కేసులు పెరగడంతో మండల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మండలంలో నీటి ఎద్దడి సమస్యను పరిష్కరించి అదే విధంగా మండలంలోని అధికారులు పనితీరుపై కార్యదర్శుల సేమయపాలనపై కూడా ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

**– ప్రజల దాహం తీరుస్తున్న సారేపల్లి**

మండల ప్రజలు గత ఐదు రోజులుగా నీటి ఎద్దడితో పడుతున్న ఇబ్బందులను తెలుసుకన్న జిల్లా కాంగ్రెస్ నాయకుడు సారేపల్లి శేఖర్, చంద్రుగొండ పంచాయతీ మాజీ సర్పంచ్ ఇస్లావత్ రుక్మిణిల ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా ట్యాంకర్ల ద్వారా గ్రామ పంచాయతీలో పలు వీధుల్లో నీటిని సరఫరా చేశారు. నీటిని సరఫరా చేసిన శేఖర్‌ను పలువురు మహిళలు అభినందించారు.



# సింగరేణిలో ఎగిరేది గులాబీ జెండానే

**- కార్మికులంతా టీబీజీకేఎస్‌తోనే ఉన్నారు**
**- ఉద్యోగుల సంక్షేమం... కార్మికుల రక్షణకు పెద్దపీట**
**- విలేఖరుల సమావేశంలో కాపు సీతాలక్ష్మి**

**కొత్తగూడెం, డిసెంబర్ 23 – ప్రభాతవార్త:**

సింగరేణిలో ఎగిరేది గులాబీ జెండాయేనని, కార్మికులంతా టీబీజీకేఎస్ పక్షాన ఉన్నారని, మాజీ సీఎం కేసీఆర్ సారథ్యంలో టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నేతృత్వంలో ఉద్యోగుల సంక్షేమానికి కార్మికుల రక్షణకు పెద్దపీట వేశారని, కొంత మంది నాయకులు పదవుల కోసం తల్లిలాంటి పార్టీని కాలదన్నారని మున్సిపల్ ఛైర్‌పర్సన్ కాపుసీతాలక్ష్మి అన్నారు. శనివారం బీఆరఎస్ పార్టీ తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల ప్రత్యేక సమావేశంలో ఆమె మాట్లాడుతూ... ఈ ఎన్నికల్లో జంపింగ్ నాయకులకు తగిన గుణపాఠం తప్పదని, ఒకరిద్దరు నాయకులు పోయినంత మాత్రాన నష్టమేమీ లేదని, కార్మికులంతా టీబీజీకేఎస్‌తోనే ఉన్నారన్నారు. టీబీజీకేఎస్ గెలుపునకు సమిష్టిగా పనిచేద్దామని అన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు బండారు రుక్మాంగర్, వేముల ప్రసాద్, కోలాపురి ధర్మరాజు, బండి నరసింహారావు, సత్య నారాయణ చారీ, పల్లపు లక్ష్మణ్, మోరె రమేష్, విజయ్, శివ, మాదా శ్రీరాములు, పూర్ణ, సుందర్‌రాజు, యూసుఫ్, సుధాకర్, శివ, మైనార్టీ నాయకులు ఖాజాబక్షి, తదితరులు పాల్గొన్నారు.

## సెమీ క్రిస్మస్ వేడుకలలో త్రివేణి

**ఖమ్మం విద్యావిభాగం, డిసెంబర్ 23, ప్రభాతవార్త**



క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని త్రివేణి పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. పాఠశాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో రంగు కాగితాలతో నక్షత్రాలతో అలంకరించి క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ డా॥ గొల్లపూడి వీరేంద్రచౌదరి, ఫాస్టర్ ప్రసాద్, కృష్ణవేణి, త్రివేణి విద్యా సంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, సీఆర్వో కాట్రగడ్డ మురళీకృష్ణ, వైస్ ప్రిన్సిపల్ స్వప్న, ముస్తఫా, అశోక్, క్యాంపస్ ఇన్‌చార్జ్ చార్లెస్ సందీప్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంతో పురోభివృద్ధి సాధిస్తున్న సింగరేణి సంస్థ

**- సింగరేణి కార్మికుల శ్రేయస్సు కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు**
**- సింగరేణి దినోత్సవ వేడుకల్లో మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్**
**- ఆకట్టుకున్న స్టాల్స్**



**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 23:**
సింగరేణి సంస్థ సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.శ్రీధర్ సారధ్యంలో ఎంతగానో పురోభివృద్ధిని సాధిస్తుందని, ఇతర రాష్ట్రాలకు కూడా విస్తరించి విద్యుత్ ఉత్పాదకత రంగంలో సత్తా చాటుతుందని మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన శనివారం మణుగూరు ఏరియా పీవీకాలనీ భద్రాద్రి స్టేడియంలో సింగరేణి సంస్థ దినోత్సవ వేడుకలను సింగరేణి జెండా ఆవిష్కరించి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సింగరేణి జీతభత్యాలే కాకుండా సంస్థ ఆర్జించే లాభాల్లో కూడా వాటా అందిస్తుందన్నారు. సింగరేణి సంస్థ యాజమాన్యం కార్మికుల శ్రేయస్సు కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెడుతుందన్నారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా సింగరేణి సంస్థ లక్షలాదిమందికి జీవనోపాధి కల్పిస్తుందన్నారు. సింగరేణీయులందరూ ఐక్యంగా పనిచేసి అనుకున్న లక్ష్యాలను సాధించాలన్నారు. సింగరేణి కార్మికుల సౌకర్యాలకు సీఎస్ఆర్ నిధులతో మణుగూరు ప్రాంతంలో అనేక సంక్షేమ కార్యక్రమాలకు పాటుపడుతుందన్నారు. రక్షణ, పర్యావరణ పరిరక్షణ విభాగాల్లో అనేక జాతీయ, అంతర్జాతీయస్థాయి అవార్డులను సింగరేణి సంస్థ సొంతం చేసుకోవడం మనందరికీ ఎంతో గర్వకారణమన్నారు. అనంతరం భద్రాద్రి స్టేడియంలో ఏర్పాటుచేసిన స్టాల్స్ ను ప్రారంభించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎం ఈసం కృష్ణయ్య,





ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, ఏఎస్వో వెంకటరమణ, డీజీఎం(పర్సనల్) సలగల రమేష్, పీకేఓసీ పీవో లక్ష్మీపతిగౌడ్, మణుగూరు ఓసీ పీవో శ్రీనివాసచారి, ఏజీఎం(కేపీయూజీ) పి.వీరభద్రరావు, ఏజీఎం(ఈఅండ్ఎం) నర్సిరెడ్డి, డివైసీఎంవో మేరీకుమారి, ఏరియా కార్మిక సంఘాల నాయకులు ఇల్లందు లేడీస్ క్లబ్, సేవా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.






## ఆధునిక కూరగాయల విత్తనాలను ఎస్సీ,ఎస్టీ రైతులకు పంపిణీ

**కొత్తగూడెం, డిసెంబర్ 23 - ప్రభాతవార్త:**
జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో ఆధునిక కూరగాయల విత్తనాలను ఎస్సీ,ఎస్టీ రైతులకు జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల చేతుల మీదుగా పంపిణీ చేశారు. కూరగాయల సాగు, ఆదాయానికి బాగు అని అన్నారు. ఆయిల్‌పామ్‌లో అంతర పంటగా కూరగాయలు సాగు చేసుకోవాలని చెప్పారు. నూతన రకాల పంటల వంగడాలను రైతులు సాగు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కొబ్బరిసాగుపై ప్రచురించిన దక్కన్ ల్యాండ్ మాసపత్రికను ఆమె ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి మరియన్న, విజయకుమార్, శాంతిప్రియ, సందీప్, రైతులు శివ, పుష్పరాజ్‌లు పాల్గొన్నారు.

## వస్తువు కొనుగోలుకు రశీదు తప్పనిసరి

**- జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు**



**కొత్తగూడెం, డిసెంబర్ 23 - ప్రభాతవార్త:**
వస్తువు కొనుగోలుకు రశీదు తప్పనిసరి అని, వినియోగదారులు ఏ వస్తువు కొన్నా తప్పని సరిగా రశీదు పొందాలని జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు అన్నారు. శనివారం ఐడీవోసీని తన ఛాంబర్‌లో 37వ జాతీయ వినియోగదారుల దినోత్సవం నిర్వహించారు. వస్తువు వినియోగంలో ప్రతీ ఒక్కరూ సమానులేనని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో రవీం ద్రనాథ్, జిల్లా పౌర సరఫరాల అధికారి రుక్మిణి, జిల్లా మేనేజర్ త్రినా థ్‌బాబు, సిబ్బంది, తూనికల కొలతల అధికారి మనోహర్, వినియో గదారులు హక్కుల కమిటీ సభ్యులు బాలు, రఘుమాచారీ పాల్గొన్నారు.



## బాలు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆహార పొట్లాలు పంపిణీ

**ఖమ్మం,డిసెంబర్ 23, ప్రభాతవార్త :**
క్రిస్మస్ పండుగ వేడుకలలో భాగంగా బాలు చారిట్రబుల్ ట్రస్ట్ చైర్మన్ చేరుకుపల్లి బాలు ఆధ్వర్యంలో కరుణగిరి పుణ్యక్షేత్రంలో బిక్షాటన చేసే వృద్దులు, వికలాంగులకు బోజన పోట్లలతో పాటుగా పండ్లు,బ్రెడ్ పంపిణీ చేశారు. బాలు చారిట్రబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గత కొంతకాలంగా నిరుపేదలకు అభాగ్యులకు చేయూతను అందిస్తూ ముందుకు సాగుతున్నారు. అందులో భాగంగా క్రిస్మస్ వేడుకల సందర్భంగా యాచకులకు తమ వంతు సహాయ చేయటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో చారిట్రబుల్ ట్రస్ట్ సభ్యురాలు కుక్కల ప్రవళిక, రామలక్ష్మమ్మ, సిహెచ్ ఆలేఖ్య, కాటికాపరి జాంబవంతుడు సొసైటీ సభ్యులు పంది వేణు, కె సైదులు, పడిశాల వీరస్వామి, కె కాశయ్య, గట్టికొండ చుక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ కిడ్జ్‌లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు




**ఖమ్మం, ప్రభాతవార్త**
స్థానిక స్మార్ట్‌కిడ్జ్ పాఠశాలలో శనివారం సెమీ క్రిస్మస్ సంబురాలు నిర్వహించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన ఏసుక్రీస్తు జన్మ వృత్తాంతాన్ని తెలియజేసే సన్నివేశాలు అందరినీ ఆకట్టుకున్నాయి. మేరీమాత పశువుల పాకలో బాల యేసుకు జన్మనివ్వడం, దేవదూతలు గొర్రెల కాపర్లకు ఆశీర్వాదాలు అందించడం, వేగుచుక్క ప్రభువు జన్మస్థానాన్ని తెలియచెప్పే సన్నివేశాలలో పాఠశాల చిన్నారులు వేషధారణలతో అబ్బురపరిచారు. మేరీ మాత, శాంతా క్లాజ్, క్రిస్మస్ ట్రీ, దేవదూతలు, గొర్రెకాపరుల వేషధారణలో చిన్నారులు ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ ఏసు ప్రభువు జన్మదినం క్రిస్మస్ ప్రపంచానికి పెద్ద పర్వదినం అని, కరుణామయుని బోధనలు అందరికీ మార్గదర్శకమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు కృష్ణ చైతన్య, సుకన్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.






## సర్వజ్ఞలో సెమీ క్రిస్మస్ వేడుకలు

**ఖమ్మం విద్యావిభాగం,డిసెంబర్ 23, ప్రభాతవార్త :**



ఖమ్మం నగరంలో వీడీయోస్ కాలనీలో సర్వజ్ఞ పాఠశాలలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. నక్షత్రాల వెలుగులో, దేవదూతల ప్రకాశంలో పశువుల పాకలో లోకాన్ని రక్షించటం కోసం పాపాన్ని విమోచించటం కోసం జన్మించిన యేసుక్రీస్తు జననం యావత్ ప్రపంచానికి శుభదినం. ఈ శుభదినాన్ని వీడీయోస్ కాలనీ సర్వజ్ఞ పాఠశాలలో కళ్లకు కట్టినట్లు సెమీ క్రిస్మస్ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి డి ఈ చంద్రశేఖర్, పాఠశాల డైరెక్టర్లు నీలిమ, ఆర్వీ నాగేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ప్రారంభమైన రాష్ట్ర స్థాయి బాలికల క్రికెట్ పోటీలు

**-విద్య, క్రీడలకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం**

**-పినపాక ఎమ్మెల్యే పాయం**

అశ్వాపురం, ప్రభాతవార్త, :

మండలంలోని గౌతమినగర్ కాలనీ నందు జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో శనివారం 67వ రాష్ట్ర స్థాయి అండర్-17 బాలికల





క్రికెట్ పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీల్లో రాష్ట్ర నలమూలల నుండి 10 ఉమ్మడి జిల్లాల జట్లు పాల్గొన్నారు. ఈ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం విద్య, క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపారు. సకల క్రీడా సదుపాయాలు కలిగిన గౌతమినగర్ కాలనీలో జాతీయ స్థాయి పోటీల నిర్వహణ సైతం చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. క్రీడాకారులు క్రీడలతోపాటు చదువును నిర్లక్ష్యం చేయవద్దన్నారు. భవిష్యత్తును చక్కగా తీర్చిదిద్దుకోవాలన్నారు. ఈ పోటీలు లీగ్‌కంనాకౌట్ పద్దతిలో జరగనున్నట్లు, ఈ నెల 26తేదీన ముగియనున్నట్లు జిల్లా విద్యశాఖ అధికారి ఎం.వెంకటేశ్వరచారి తెలిపారు. అశ్వాపురం భారజల కర్మాగారం జనరల్ మేనేజర్ జగ్గారావు, స్కూల్ గేమ్స్ రాష్ట్ర కార్యదర్శి కె.రామిరెడ్డి, డివైఎస్‌వో పరందామరెడ్డి, తునికి వినయ్‌సాగర్, పరిపాలన అధికారి వేణు, జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య కార్యదర్శి స్టెల్లా ప్రేమ్‌కుమార్, పోటీల నిర్వాహకులు



టి.అనిల్‌కుమార్, బి.వీరన్న, కె.ఆదినారాయణ, దశమిబాబు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవులకు క్రిస్మస్ గిఫ్ట్ ప్యాక్‌లు పంపిణీ

**-ఒకరి పట్ల ఒకరు ప్రేమగా ఉండాలి**

**-జిల్లా కలెక్టర్ ప్రియాంక అల**

మణుగూరు, ప్రభాతవార్త, :

శాంతి సమానత్వం ఒకరి పట్ల ఒకరు ప్రేమగా ఉండాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక అల అన్నారు. ఆమె శనివారం మణుగూరు తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన క్రిస్మస్



వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. క్రిస్మస్ ప్రత్యేకత క్రీస్తు గొప్పతనం వివరిస్తూ శాంతి, సమానత్వంతో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని ఆమె అన్నారు. ప్రతి ఒక్కరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తుందని, క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ గిఫ్ట్ ఫ్యాకలు అందజేస్తుందన్నారు. అనంతరం క్రిస్మస్ గిఫ్ట్ ప్యాక్‌లు అందజేశారు. తొలుత ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి అందరికి అందజేశారుతీ సందర్భంగా ఈ వేడుకకు హాజరైన క్రైస్తవులు, ఫాస్టర్లు యేసు ప్రభువుకు సంబంధించిన భక్తి కీర్తనలు ఆలపించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తహసీల్దార్ రాఘవరెడ్డి, ప్రజాప్రతినిధులు బచ్చల భారతి, తాటి సావిత్రి, కేవీరావు, కోటేశ్వరరావు, పుచ్చకాయల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రత్యేక ఆకర్షణగా బెత్లహెమ్ గొర్రెల పాక...**

మణుగూరు తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో క్రిస్మస్ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. అద్భుతంగా విద్యుత్ కాంతులతో రంగు రంగుల తోరణాలతో నిర్మించిన జీసస్ జన్మించిన బెత్లహెమ్ గొర్రెల పాక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది అందర్నీ ఎంతగానో ఆకట్టుకుంది. ఈ క్రిస్మస్ వేడుకల కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రియాంక అల హాజరై అందిరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గొర్రెల పాకను



సందర్శించి పరిశీలించారు. మణుగూరు తహసీల్ధార్ రాఘవరెడ్డి ప్రత్యేక చొరవతో క్రిస్మస్ సందర్భంగా బెత్లహెమ్ గొర్రెల పాక ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ సోదరులు, ఫాస్టర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# బొగ్గు గనుల ప్రైవేటీకరణ అడ్డుకుంటాం

**-సింగరేణి కార్మికుల హక్కులు కపాడుతాం-ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య**

మణుగూరు, ప్రభాతవార్త, :

సింగరేణి బొగ్గు గనుల ప్రైవేటీకరణ అడ్డుకుంటామని సింగరేణి కార్మికుల హక్కులు కాపాడుతామని ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య అన్నారు. ఆయన శనివారం మణుగూరు ఏరియా పీకేఓసీ-2లో జరిగిన ఫిట్ మీటింగ్‌లో పాల్గొని మాట్లాడారు. సింగరేణి రక్షణ, భవిష్యత్తు కోసం, ఆగమవుతున్న కార్మికుల హక్కుల కోసం ఐఎన్‌టీయూసీ పని చేస్తుందని అన్నారు. కార్మికుల సమస్యలు తీరాలంటే ఐఎన్‌టీయూసీ గెలవాలని అన్నారు. ఈ నెల 27న జరగనున్న సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఐఎన్‌టీయూసీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ



కార్యక్రమంలో ఏరియా వైస్ ప్రసిడెంట్ వెలగపల్లి జాన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సామా శ్రీనివాసరెడ్డి, సోమరాజు, నామా వెంకటేశ్వరరావు, పుచ్చకాయల శంకర్, కేవీ రావు, ఐఎన్‌టీయూసీ నాయకులు రాజలింగు, కరుణాకర్, క్రిష్ణచేతన్, పెద్దనాగయ్య, ఖరీమ్, శివకుమార్, ప్రతాప్‌రెడ్డి, రవి, జీవరత్నం, బానోతు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవివేకానందలో సెమీక్రిస్మస్ వేడుకలు

ములకలపల్లి, డిసెంబర్ 23 ప్రభాతవార్త :

మండల పరిధిలోని జగన్నాధపురం గ్రామంలోని వివేకానంద విద్యానికేతన్ పాఠశాలలో శనివారం సెమీక్రిస్మస్ వేడుకలను చిన్నారులు ఘనంగా నిర్వహించారు. పాఠశాల చిన్నారులు ఈ సందర్బంగా సెమీక్రిస్మస్ కేక్‌ను కట్‌చేసి తోటి విద్యార్థులు, ఉపాధ్యాయులకు అందజేశారు. అనంతరం కరస్పాండెంట్ జ్యోతిప్రసాద్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు జననం విశిష్టతను విద్యార్థులకు వివరించారు. సెమీక్రిస్మస్ వేడుకల్లో



భాగంగా చిన్నారుల నృత్యాలు పలువురిని అలరించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, , విద్యార్థులు పాల్గొన్నారు.




## కష్ట సుఖాల్లో తోడు ఉంటాం

**-జాతీయ సంఘాల మాటలు వింటే కష్టాలు తెచ్చుకున్నట్టే**

**-అలవికాని హామీలు నమ్మవద్దు**

**-మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు**

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 23 :



సింగరేణి కార్మికుల కష్ట సుఖాల్లో తోడు ఉండే టీబీజీకేఎస్‌ను గెలిపించాలని, జాతీయ సంఘాల అలవికాని హామీలు, మోసపూరిత మాటలు నమ్మవద్దని మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు అన్నారు. ఆయన శనివారం పీకేఓసీ-2 నందు జరిగిన ఫిట్ మీటింగ్‌లో పాల్గొని మాట్లాడారు. జాతీయ సంఘాలు మాటలు వింటే కష్టాలు కొని తెచ్చుకున్నట్టే అన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం అన్ని రకాల హక్కులు సాధించి పెట్టామని జాతీయ సంఘాలు పోగొట్టిన అనేక హక్కులను తిరిగి సాధించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ నాయకులు అబ్దుల్ రవూఫ్, వీరభద్రయ్య, సీహెచ్‌వీ రెడ్డి, కాపా శివాజీ, వర్మ, మునిగెల రమేష్‌బాబు, బుద్ద వెంకటేశ్వర్లు, కేవీ రమణ, కృష్ణ, హన్మంతరావు, భద్రయ్య, శ్రీనివాస్, కాంతారావు, సీహెచ్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## యువ కార్మికులందరూ చైతన్యంతో కలిసి రావాలి

**-మాయమాటలను నమ్మవద్దు**

**-మణుగూరు ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ వై.రాంగోపాల్**



మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 23 :

ఎందరో త్యాగదనులు, అమరవీరులు సాధించిన ఏఐటీయూసీ సింగరేణి కార్మికుల పక్షాన నిలబడి పోరాడుతుందని యువ కార్మికులందరూ చైతన్యంతో కలిసి రావాలని మణుగూరు ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ వై.రాంగోపాల్ అన్నారు. ఆయన శనివారం పీకేఓసీ-4 నందు జరిగిన ఫిట్ మీటింగ్‌లో పాల్గొని మాట్లాడారు. మాయ మాటలతో ఎల్లకాలం కార్మికులను మోసం చేయలేరని, ఒక్క బీఆర్ఎస్ ప్రభుత్వం ఓటమితోనే యూనియన్ అస్తిత్వం ప్రశ్నార్థకమైపోయిందన్నారు. ఈ నెల 27న జరగనున్న గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో ఏఐటీయూసీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు మేకల ఈశ్వర్, ఆవుల నాగరాజు, నంబూరి శ్రీనివాస్, పుల్లారావు, శ్రీనివాసరావు, పాపారావు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మసీ పేరుతో డ్రగ్స్ తయారీ

- అధికారుల కళ్ళు గప్పి రెండు సంవత్సరాల నుండి డ్రగ్స్ తయారు చేస్తున్న ముఠా
- మూకుమ్మడిగా దాడి చేసి రూ.4.35 కోట్లు విలువ చేసే రసాయనాలను స్వాధీనం చేసుకున్న అధికారులు...?

*తల్లాడ, డిసెంబర్ 23, ప్రభాతవార్త*

నిషేధిత డ్రగ్‌ను తయారుచేస్తున్న గోడౌన్‌పై వైరా ఏసిపి, సిఐ, డ్రగ్ కంట్రోల్ ఇన్స్‌పెక్టర్లు దాడి చేసి రూ. 4.35 కోట్లు విలువ చేసే డ్రగ్స్‌స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. కాటన్ పార్క్ కోసం అప్పట్లో మాజీ కేంద్ర మంత్రి రేణుకాచౌదరి ప్రత్యేక చొరవ తీసుకుని



పారిశ్రామికంగా అభివృద్ధి చేయటం కోసం అప్పట్లో ఏపి ఐఏసి ద్వారా భూములు కొనుగోలు చేయగా అధికారుల అనాలోచిత నిర్ణయాల వలన ఆ భూముల్లో కోల్డ్ స్టోరేజిలు, కాటన్ మిల్లు నిర్మాణాలు చేసిన అధికారులు నిషేధిత డ్రగ్‌ను కూడా తయారు చేసే కంపెనీలను కాటన్ పార్క్‌లో నడుపుతున్నట్లు సమాచారం అందుకున్న వైరా ఏసిపి రెహమాన్, వైరా సీఐ సాగర్, అసిస్టెంట్ డైరెక్టర్ ప్రసాద్‌ల ఆధ్వర్యంలో సిబ్బంది శుక్రవారం గోడౌన్‌ను చుట్టుముట్టడంతో డ్రగ్స్ తయారీ బట్టబయలైంది. దీంతో ముగ్గురును అదుపులోకి తీసుకోవడంతో పాటు 9.30 కిలోల డ్రగ్స్ తయారీకి ఉపయోగపడే రసాయన పదార్థాలను కూడా స్వాధీనం చేసుకున్నారు. ప్రభుత్వం కొనుగోలు చేసిన భూముల్లో ఎలాంటి అనుమతి లేకుండా డ్రగ్స్



తయారుచేస్తున్నట్లు పక్కా సమాచారం అందుకున్న పోలీస్, డ్రగ్స్ సిబ్బంది మూకుమ్మడిగా దాడి చేయడంతో ముఠా గుట్టురట్టయింది. తల్లాడ పోలీస్‌స్టేషన్‌కు 10 కిలోమీటర్ల దూరంలో కాటన్ పార్క్ ఉండగా అక్కడి నుంచి 4 కిలోమీటర్ల దూరంలో



ఏన్కూరు పోలీస్‌స్టేషన్ ఉండగా డ్రగ్స్ మాఫియాకు తల్లాడ మండలం అడ్డాగా మారిందనే సందేహాలు కలుగుతున్నాయంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థమవుతోంది. ఏదైనా చిన్న పరిశ్రమ నిర్వహించలాంటే సవా లక్షా కొరీలు పెట్టే అధికారులకు ఏకంగా డ్రగ్స్ మాఫియాకు పాల్పడుతూ రూ. 4.35 కోట్లు విలువచేసే నిషేధిత డ్రగ్స్ ముడిసరుకును స్వాధీనం చేసుకుని ల్యాబ్‌కు పంపించడంతో తల్లాడ మండలం రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందింది. ఇటీవల హైద్రాబాద్‌లో యువకులు డ్రగ్స్ మాఫియా కేసులో దొరకడంతో పోలీస్‌లు విచారణలో భాగంగా ఈ గుట్టు రట్టయినట్లు తెలుస్తుంది. మండల చరిత్రలో డ్రగ్స్‌కు



ఉపయోగించే ముడి సరుకు 10 క్వింటాళ్ళ వరకు స్వాధీనం చేసుకోవడం చర్చనీయాంశంగా మారింది.

బయో ఫార్మసీ పేరుతో పనులు.....

- ఈడి ప్రసాద్ వెల్లడి...

కెమికల్ ఫ్యాక్టరీలో బయో ఫార్మసీ పేరుతో అనుమతులు తీసుకుని డ్రగ్స్‌కు ఉపయోగపడే రసాయనాలను తయారుచేస్తున్నారని డ్రగ్స్ కంట్రోల్ డైరెక్టర్ ప్రసాద్ వెల్లడించారు. పక్కాగా డ్రగ్స్ తయారుచేస్తున్నారనే సమాచారం అందుకుని వైరా ఏసిపి పర్యవేక్షణలో దాడులు నిర్వహించి, రసాయనాలను శాంపిల్‌కు పంపించడం జరిగిందని, ఈ మేరకు కేసు నమోదు చేయటం జరిగిందని అధికారులు వెల్లడించారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో కోవిడ్ వార్డును ఏర్పాటు చేయాలి

*మహబూబాబాద్,డిసెంబర్23,ప్రభాతవార్త*

జిల్లాలోని ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో కోవిడ్ వార్డును ఏర్పాటు చేయాలని కమిషనర్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డాక్టర్ జెడ్ చూంగ్తి, మిషన్ డైరెక్టర్ ఎన్‌హెచ్ఎం ఆర్‌వి కర్ణన్‌లు అన్నారు. శనివారం హైద్రాబాద్ నుండి వీయోడి కాన్ఫరెన్స్‌లో వారు మాట్లాడుతూ ఎమర్జెన్సీ మెడిసిన్స్, ఆక్సిజన్ సిలిండర్స్, ఆర్‌టిపిసిఆర్ టెస్ట్‌కు సంబందించి, ర్యాపిడ్ టెస్ట్‌కు సంబందించిన కిట్స్ అన్ని అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ముఖ్యంగా కరోనా



లక్ష్యణాలు, సాధారణ జ్వరం, ముక్కుకారడం,ఒళ్లునొప్పులు, దగ్గు, గొంతులో నొప్పి తదితర లక్షణాలు ఉంటే వెంటనే ప్రాధమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారులను సంప్రదించాలని ప్రజలందరికి అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో ఉన్న వైద్యాధికారులు, ఆశాలు, ఆరోగ్య సిబ్బంది అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి అంబరీష, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు, మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటేశ్వర్లు, వైద్యవిధాన పరిషత్ సూపరింటెండెంట్ వెంకట్రాములు, డిప్యూటి డియంహెచ్‌వో మురళిధర్, ప్రోగ్రామ్ ఆఫీసర్ బిందుశ్రీ, డాక్టర్ నాగేశ్వర్‌రావు, విజయకుమార్, శ్రావణ్‌కుమార్, డిపిఓ రుక్ముద్దిన్, సామిత్, కె.వి రాజు, హెల్త్ ఎడ్యుకేటర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు ఉత్తరద్వారం ద్వారా స్వామివారి దర్శనం

*గార్ల, డిసెంబర్23 ప్రభాతవార్త:*

ముక్కోటి ఏకాదశి (వైకుంఠ ఏకాదశి) పర్వదినాన్ని మండల ప్రజలు వివిధ ఆలయాలలో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలతో ఘనంగా నిర్వహించారు. శనివారం ఏకాదశి రోజున ఆలయాలలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిపించడంతో ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. శ్రీవెంకటేశ్వస్వామి, శివాలయం, శ్రీలక్ష్మీసమేత లక్ష్మీనారాయణ స్వామి, మర్రిగూడెం శ్రీవేట వెంకటేశ్వరస్వామి ఆలయాలలో ఆలయ అర్చకులు కాండూరి లక్ష్మీనారాయణ చారీలు, రామాయణం రామాచార్యులు స్వామి, నంగునూరి ప్రవీణకుమార్‌శర్మ, విష్ణుమూర్తులకు మంత్రోత్సరణలతో మంగళస్నానాలు జరిపించి, తులసి మాలలతో వైభవంగా



అలంకరించారు. ఆలయాల్లో ఉత్తర ద్వారం తెరవడంతో భక్తులు దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. సూర్యుడు ధనుస్సులో ప్రవేశించిన అనంతరం మకర సంక్రమణం వరకు జరిగే మార్గం మద్య ముక్కోటి ఏకాదశి వస్తుందని, విష్ణుమూర్తి దక్షిణా యనంలో శయనించి ముక్కోటి ఏకాదశిన ఉత్తర ధిశగామేల్కొంటు భక్తులకు ఉత్తరద్వారా దర్శనం ఇస్తారని, శ్రీమహ విష్ణునకు ప్రీతికరమైన రోజు ఏకాదశి ఎంతో శుభదినంగా చెప్పుకోవచ్చని అర్చకులు తెలిపారు. ఈకార్యక్రమంలో మేజర్‌సర్పంచ్ అజ్మీర బన్సిలాల్ పద్మావతి దంపతులు, పర్చూరి కుటుంబరావు, కనకలక్ష్మీ దంపతులు, మాదవరావు దంపతులు, టిటిడి ప్రచారమండలి సభ్యులు మాళోత్ రాములునాయక్ మాణిక్యమ్మ దంపతులు, పుల్లఖండం విద్యాసాగర్ దంపతులు, అధికసంఖ్యలో మహిళా భక్తులు, తదితరులున్నారు.

## ఎంపిపికి శివాజీచౌహాన్ రాజీనామా



*గార్ల, డిసెంబర్23 ప్రభాతవార్త:*

మండల ప్రజాపరిషత్ అద్యక్షపదవికి రాజీనామా చేస్తున్నట్లు మూడ్ శివాజీచౌహాన్ ప్రకటించి అందుకు సంబందించిన రాజీనామా ప్రతిని శనివారం జిల్లా కేంద్రంలోని జడ్పిసి ఈఒకు అందించారు. ఈసందర్భంగా శివాజీచౌహాన్ మాట్లాడుతు మారిన రాజకీయ పరిస్థితులు, నావ్యక్తిగత కారణముల చేత మండల ప్రజాపరిషత్ అద్యక్ష పదవికి రాజీనామా సమర్పిస్తున్నట్లు పదవికి రాజీనామాను ఆమోదించాలని కోరారు.

## అన్ని వర్గాల అభ్యున్నతియే లక్ష్యంగా కృషి

*గార్ల, డిసెంబర్23 ప్రభాతవార్త:*

కాంగ్రేస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతియే లక్ష్యంగా కృషి చేస్తుందని మేజర్ పంచాయితీ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ అన్నారు. వర్తక సంఘం భవన్‌లో క్రైస్తవ సహోదరులు, ఫాధర్, ఫాస్టర్ల , ఎస్సై బాణోత్ వెంకన్నతో కలిసి క్రిస్మస్ కేక్‌ను కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్బంగా ఆనవాయితీగా వస్తున్న నేపద్యంలో నిరుపేద క్రైస్తవులకు అందించిన దుస్తులను సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, ఎస్సై బాణోత్ వెంకన్న, సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ చేతుల మీదుగా దుస్తులు పంపిణి అందజేశారు. తొలుత ఫాస్టర్లు కొవ్వోత్తులు వెలిగించి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతు క్రిస్మస్ వేడుకలను తమ కుటుంబాలతో కలిసి సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ సుధాకర్‌నాయక్, ఆర్‌ఐ స్వప్న, ఫాస్టర్లు పాల్‌జోసెఫ్ ఇసాక్, జాన్‌పాల్ థామస్, తదితరులున్నారు.

## దైవచింతనతోనే ప్రశాంతమైన జీవితం

*మరిపెడ,డిసెంబర్23,ప్రభాతవార్త*

ప్రతి మనిషికి దైవచింతనతోనే ప్రశాంతమైన జీవితం గడుపవచ్చని సాయి మార్కెటింగ్ బుక్స్ డిస్ట్రిబ్యూటర్ సత్తిరెడ్డి అన్నారు. శనివారం అయ్యప్ప ఆలయంలో రేసు సునిత, సత్తిరెడ్డి దంపతులు డి.వెంకన్న స్వాములకు బిక్ష ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాములకు మొక్కులు చెల్లించుకొని వారి ఆశీర్వాదం పొంది తీర్ధప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు, భక్తులు, పూజారులు, సాయిమార్కెటింగ్ గ్రూప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మర్రిగూడెంలో తపాల కార్యాలయం ఏర్పాటు

*గార్ల, డిసెంబర్23 ప్రభాతవార్త:*



మండల పరిధి మర్రిగూడెం గ్రామంలో నూతనంగా తపాల కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా తపాల అధికారి రవికుమార్ తెలిపారు. శనివారం సర్పంచ్ భూక్య బుజ్జి, జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మీ, ఎంపిపి మూడ్ శివాజీచౌహన్, వేటవేంకటేశ్వల ఆలయ కమిటి చైర్మన్ బాణోత్ అమర్‌చంద్, లకు తపాల అధికారులు సంబదిత ప్రతులు అందజేశారు. అధికారులు తపాలశాఖ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకో వాలని సూచిస్తు పోస్టల్ సేవలపై అవగాహన కల్పించారు. ఈకార్య క్రమంలో సర్పంచ్ భూక్య బుజ్జి, జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మీ, ఎంపిపి మూడ్ శివాజీచౌహన్, ఆలయచైర్మన్ బాణోత్ అమర్‌చంద్, మాళోత్ రమేష్, గిరి, భూక్య రాములు, తదితరులున్నారు.

## బిఆర్‌ఎస్ సభ్యత్వానికి శివాజీచౌహన్ రాజీనామా

*గార్ల, డిసెంబర్23 ప్రభాతవార్త:*

బిఆర్‌ఎస్ పార్టి ప్రాధమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ఎంపి మాళోత్ కవిత, పార్టి జిల్లా అద్యక్షులను కోరుతు మూడ్ శివాజీచౌహన్ శనివారం తన రాజీనామా ను విడుదల చేశారు.

# సేంద్రీయ వ్యవసాయసాగు ఆరోగ్యకరం

**- సేంద్రియ సాగువిధానానికి ఆవు పెంపకం ముఖ్యం - జాతీయ రైతు దినోత్సవ సభలో వ్యవసాయ శాఖ ఎడి అప్జల్‌బేగం**







**దమ్మపేట రూరల్, ప్రభాతవార్త :** వ్యవసాయ సాగు పద్దతిలో పూర్తిగా సేంద్రియ విధానాన్ని పాటించి, ఆర్గానిక్ పంటలను దిగుబడి చేసినట్లైతే ఆరోగ్యానికి ఎంతో మేలు చేకూరుతుందని, ఆ విధానానికి ఆవులను పెంచడం అనేది చాలా ప్రధానమైన అంశంగా గుర్తించాలని రైతులకు వ్యవసాయ శాఖ ఎడి అప్జల్‌బేగం అన్నారు. జాతీయ రైతు దినోత్సవ సందర్భంగా శనివారం స్థానిక మల్లారం గ్రామంలో ఉన్న వ్యవసాయ రైతు కౌతా మహేశ్వరరావు వ్యవసాయ క్షేత్రంలో ఏర్పాటు చేసిన రైతు అవగాహన శిభిరంలో అమె ముఖ్యఅతిథిలుగా పాల్గొన్నారు. రైతునేస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నాబార్డ్ వారి సహకారంతో నిర్వహించిన ఈ అవగాహనా కార్యక్రమంలో రైతులకు సేంద్రియ వ్యవసాయ సాగు పద్దతి పై పలు సూచనలు, సలహాలు అందించారు. సేంద్రియ సాగు, మిశ్రమాలు, కషాయాల తయారీ, పంట ఉత్పత్తులకు తగిన విలువలను జోడించడం, వంటి పలు అంశాలపై రైతులతో చర్చించారు. ఎన్ని ఎకరాలలో సాగు చేస్తామనే విషయం కన్నా, ఎంత నాణ్యత ప్రమాణాలతో పంట దిగుబడి సాధించామనేది ప్రతి రైతు ఆలోచించుకోవాలన్నారు. కనీసం సెంటు భూమిలో నైనా పూర్తిగా సేంద్రియ పద్దతిలో సాగు చేస్తే మంచి ఫలితాలు పొందుతారని అన్నారు.

ఆవుల పెంపకం తప్పనిసరి :
........................................

సేంద్రియ సాగుకు ఆవుల వలన లభించే వ్యర్ధాలను పంటల సాగుకు ఉపయోగించడం తప్పని సరి అన్నారు. పంటలలో వచ్చే వ్యర్ధాలను పశువులకు అందిస్తూ పాడి పొందడంతో పాటు పంట దిగుబడిని కూడా సాధించవచ్చునన్నారు. ఆవిధంగా కొనసాగడం వల్లనే సేంద్రియ సాగు విజయవంతమవుతుందన్నారు. అన్నింటి కంటే ముఖ్యంగా మిశ్రమ పంటలు, అంతర పంటల సాగు తప్పని సరి అన్నారు. అవకాశం ఉన్నంత వరకు సేంద్రియ పదార్ధాలతో భూమిని కప్పిఉంచడంతో పాటు మిశ్రమ ద్రావణాలను ఉపయోగించాలన్నారు. సేంద్రియ సాగు లాభసాటిగా ఉండాలంటే నాణ్యమైన ఉత్పత్తులను పండించాలని, వాటికి సరైన విలువను కూడా జోడించి విక్రయించినప్పుడు మాత్రమే సేంద్రియ సాగు లాభసాటిగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా సేంద్రియ వ్యవసాయ రైతు మహేష్ ను ఉద్దేశించి తాను పండించిన కొబ్బరి నుండి కొబ్బరి నూనె తయారు చేయడం, చెరకు నుండి బెల్లం తయారు చేయడం లాంటి పద్దతులను రైతులకు ప్రత్యక్షంగా చూపించారు. సేంద్రియ సాగు పద్దతిలో ఉపయోగించే వివిద రకాల ద్రావణాలు, కషాయాలు వంటి వాటిని రైతు మహేష్ చూపిస్తూ వాటి గురించి పూర్తిగా వివరించారు. గత కొంతకాలంగా సేంద్రియ పంటల ఉత్పత్తులను వాడటం వలన అప్పటి కరోనా మహమ్మారి నుండి కూడా తనను తాను రిక్షంచుకోగలిగేంత ఇమ్యునిటీ శక్తిని పొందగలిగామని రైతు నేస్తం ఫౌండేషన్ మేనేజర్ ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా నలుమూలలనుండి రైతులు అధిక సంక్యలో పాల్గొన్నారు. పలు ఉత్పత్తుల తయారీ విదానం గురించి, సాగు గురించి, పెట్టుబడి తదితర అంశాల గురించి అవగాహన చేసుకున్నారు. అనంతరం అవగాహన కార్యక్రమానికి హాజరైన రైతులకు సర్టిఫికెట్స్ అందించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి చంద్రశేఖరరెడ్డి, కౌతా మూర్తి బ్రదర్స్, దారా మల్లికార్జునరావు, కొక్కెరపాటి పుల్లయ్య, మోరంపూడి శ్రీనివాసరావు, మోనరావు, ఎఇవో దీప్తి, తదితరులు పాల్గొన్నారు.

## సిఎస్ఐ చర్చిలో సెమీ క్రిస్మస్ వేడుకలు



**అశ్వారావుపేట అర్బన్, డిసెంబర్ 23 ప్రభాతవార్త:** అశ్వారావుపేటలో గల సిఎస్ఐ చర్చి ప్రాంగణంలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురష్కరించుకొని ముందస్తుగా జరిపే సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాస్టర్ ఎం దేవదానం ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. సంఘస్తులు ప్రత్యేక గీతాలాపనలు చేశారు. పలు కార్యక్రమాలను జరిపి దేవున్ని స్థుతించారు.

## పేద క్రైస్తవులకు దుస్తులు పంపిణీ



**అశ్వారావుపేట అర్బన్, డిసెంబర్ 23 ప్రభాతవార్త:** ప్రభుత్వం పేద క్రైస్తవులకు ప్రత్యేక కానుకలను ఏర్పాటు చేసింది. శనివారం రైతువేదిక వద్ద క్రైస్తవ సోదరులకు స్థానిక ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా దుస్తులు పంపిణీ చేశారు. తహశీల్దార్ మాట్లాడుతూ మండలానికి మంజూరైన 325 కిట్‌లను పేద క్రైస్తవులకు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ మాధవి, తహశీల్దార్ కృష్ణప్రసాద్, సొసైటీ అధ్యక్షులు సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు మొగళ్ళపు చెన్నకేశవరావు, తుమ్మా రాంబాబు, సర్పంచ్‌లు అట్టం రమ్య, నార్లపాటి సుమతి, ఎంపిటిసిలు వేముల భారతి, సత్యవరపు తిరుమల, ఎస్‌కె పాషా తదితరులు పాల్గొన్నారు.

## గోటి తలంబ్రాలు సిద్ధం చేస్తున్న భక్తులు

**దమ్మపేట, డిసెంబర్ 23 ప్రభాతవార్త:**



భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో జరుగు స్వామి వారి కల్యాణానికి ప్రతీఏడాది దమ్మపేటకు చెందిన భక్తబృందం గోటి తలంబ్రాలను సిద్ధం చేస్తుంది. ఈ నేపథ్యంలో శనివారం ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురష్కరించుకొని అత్తులూరి వెంకటరామారావు ఇంటివద్ద వడ్లను భక్తులు సిద్ధం చేసి ప్రత్యేక పూజలు చేశారు. నేటి నుండి వడ్లను గోటితో వలిచి రానున్న రాములోరి కల్యాణానికి తలంబ్రాలలో ఉపయోగించనున్నారు. ప్రతీ ఏడాది ఎంతో భక్తిశ్రద్ధలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు భక్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మురహరి గంగ, అత్తులూరి విజయకుమారి, ఖండవల్లి అశ్విని, లక్ష్మి, పసుమర్తి వేదకుమారి, కొనకళ్ళ మీనాకుమారి, కక్కిరాల రాజేశ్వరి పాల్గొన్నారు.

## నారాయణపురంలో సెమీ క్రిస్మస్ వేడుకలు



**అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 23 ప్రభాతవార్త:** నారాయణపురం గ్రామంలో సెమీక్రిస్మస్ వేడుకలు శనివారం క్రీస్తు రాకడ పరమార్ధాన్ని తెలియజేస్తూ క్రైస్తవ సోదరులు కార్యక్రమాన్ని జరిపి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. బిఓయు అడిషనల్ డిప్యూటి డైరెక్టర్ ఐ రాంబాబు, ఎఐటిసిసి అధ్యక్షులు రవి తదితరుల చేతుల మీదుగా పేద వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వింజరం ప్రిన్సిపాల్ సుధాకర్, ఎఐటిసి అధ్యక్షులు భాస్కరరావు, వైస్ ప్రెసిడెంట్ రమేష్, ట్రెజరీ కోశి, కె విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## క్రిస్మస్ కానుకలు పంపిణీ



**దమ్మపేట ఏజెన్సీ, డిసెంబర్ 23, ప్రభాతవార్త:** క్రిస్మస్ పర్వదినాన్ని పురష్కరించుకొని క్రైస్తవ కుటుంబాలకు కిట్లను శనివారం ముష్టిబండలో పంపిణీ చేశారు. ఈసమావేశంలో డిప్యూటీ తహసీల్దార్, యోజకవర్గ ప్రత్యేక అధికారిణి మాధవి, దమ్మపేట తహసీల్దార్ ముజాహుద్దీన్, ఎంపిపి సోయం ప్రసాద్‌లు కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. భారత దేశంలో కుల, కులమతాలకు అతీయుతంగా అందరూ ఐక్యంగా మెలగాలని, ఏ మతం చెప్పేదైనా ప్రజలంతా కలిసి మెలసి ఐక్యమత్యంగా జీవించాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో ఫాస్టర్లతో పాటు కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్ అత్తులూరి వెంకట రామారావు, రావు గంగాధర్‌రావు, వార్డు సభ్యులు పగడాల రాంబాబు, కాంగ్రెస్ యువ నాయకులు చామర్తి గోపిశాస్త్రి, చవ్వాపోలయ్య, కృష్ణ, శంకర్, ప్రసాద్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## దమ్మపేటలో ముక్కోటి ఏకాదశి పూజలు



**దమ్మపేట, డిసెంబర్ 23 ప్రభాతవార్త** దమ్మపేట మండల వ్యాప్తంగా ముక్కోటి ఏకాదశి పూజలు భక్తులు ఘనంగా జరుపుకున్నారు. ఈ క్రమంలో దమ్మపేటలోని రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి దేవస్థానంలో ధనుర్మాస ఉత్సవాల సందర్భంగా తెల్లవారుజామున 5.02నిమిషాలకు ఉత్తర ద్వార దర్శనం నిర్వహించారు. అదే విధంగా స్థానిక గాయత్రీ ఆశ్రమంలో, శిరిడిసాయిబాబ దేవాలయంలో ఏకాదశి పురష్కరించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిపారు. స్వామివార్లను దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు.

## క్రిస్మస్ కానుకలు పంపిణీ



**దమ్మపేట, డిసెంబర్ 23 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ముష్టిబండ గ్రామంలో గల క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ కానుకలను పంపిణీ చేయడం జరిగింది. క్రిస్మస్ పర్వదినాన్ని పురష్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రైస్తవులకు కానుకలను ఏర్పాటు చేసింది కాగా వాటిని ప్రజాప్రతినిధులు, అధికారుల చేతుల మీదుగా పేద క్రైస్తవ సోదరులకు పంపిణీ చేశారు. అందరికి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ముజాహుద్దీన్, స్పెషల్ ఆఫీస్ మాధవి, నాయకులు రావు గంగాధర్‌రావు, అత్తులూరి వెంకటరామారావు, పగడాల రాంబాబు, కూకులకుంట రమేష్, కక్కిరాల రమేష్, పాస్టర్ దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# చర్చిల అభివృద్ధికి తమ వంతు సహకరిస్తాం

## -కమ్యూనిటీ హాల్ ఏర్పాటుకు హామీ-సెమీ క్రిస్మస్ వేడుకలలో ఎమ్మెల్యే రాందాస్‌నాయక్

**కారేపలి, ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వం క్రిస్మస్ పండుగ సందర్భంగా క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ కానుక దుస్తులను అందజేస్తున్నామని కారేపల్లిలో క్రైస్తవ సోదరులకు కమ్యూనిటీ హాల్ ఏర్పాటుకు హామీ ఇస్తున్నట్లు వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్‌నాయక్ శనివారం పేర్కొన్నారు. మండల కేంద్రమైన



కారేపల్లిలో గల వైఎస్ఎన్ గార్డెన్ యందు క్రిస్మస్ పండుగ సందర్భంగా దుస్తులను పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. వైఎస్ఎన్ గార్డెన్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి మండల తహాశీల్దార్ వంకాయల సురేష్‌కుమార్, సభాధ్యక్షులుగా వ్యవహరించారు. వైరా ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత మొదటిసారిగా కారేపల్లిలో పర్యటించిన ఎమ్మెల్యే రాందాస్‌నాయక్‌కు ప్రజలు ఘన స్వాగతం పలికారు. భాణా సంచాలు కాల్చుతూ వైరా ఎమ్మెల్యేనీ వైఎస్ఎన్ ఫంక్షన్ హాల్‌లో ఆహ్వానించారు. ముందుగా క్రిస్మస్ పర్వదినాన్ని



పురస్కరించుకొని సెమీ క్రిస్మస్ వేడుకల సందర్భంగా మండల పాస్టర్స్ సంగాల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం క్రైస్తవులకు బట్టలు పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ.... ఏసుక్రీస్తు అనుగ్రహంతో ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో ఉండాలని క్రిస్టమస్ పండుగతో ప్రతి ఇంట శాంతి సౌభాగ్యాలు నెలకొనాలని ఆకాంక్షించారు. గ్రామాల్లో చర్చిల అభివృద్ధికి తన వంతు సహకారాన్ని అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రంమలో అధికారులు ఎమ్మార్వో వంకాయల సురేష్‌కుమార్, ఎంపీడీవో ఎన్ చంద్రశేఖర్, కారేపల్లి రూరల్ సిఐ బి తిరుపతిరెడ్డి, కారేపల్లి ఎస్ఐ పి రామారావు, సింగరేణి ఎంపీపీ మాలోత్ శకుంతల, పరస పట్టాభి రామారావు, పర్సా సనత్‌కుమార్ సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, సొసైటీ డైరెక్టర్ హీరాలాల్, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, జడ్పిటీసీ వాంకుడోత్ జగన్, ఎండి అనిఫ్, సింగరేణి సర్పంచ్ ఆదేర్ల స్రవంతి, ఎంపీటీసీ ఇమ్మడి రమాదేవి, మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు తలారి చంద్రప్రకాష్, మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ప్రతాప్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్ష/రాలు పగడాల



మంజుల, ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావు, మాదారం గ్రామ సర్పంచ్ నరేష్‌నాయక్, కుర్ర శ్రీనివాసరావు, గుగులోతు భీముడు, దారావత్ బద్రునాయక్, గడ్డం వెంకటేశ్వర్లు, సముద్రాల వీరన్న, తోటకూరి రాంబాబు, ఈసాల చాయాదేవి, మండల ఫాస్టర్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు తన్నీరు మధుసూదన్, అధ్యక్షులు సైమన్, పీటర్, కార్యదర్శి షాలేము, మంగయ్య, రాజు, విలియం కేరి, ప్రేమ్‌సాగర్, డేవిడ్, రాజు, స్టీఫెన్‌పాల్, రత్నరాజు, నెహమ్యా జాషువా, డానియేలు, ప్రభుదాస్, యేసే తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాలను సందర్శించిన ఎమ్మెల్యే-పూర్ణకుంభంతో స్వాగతం

## మౌలిక సదుపాయాల కల్పనకు సహకారం

**కారేపల్లి,డిసెంబర్ 23, ప్రభాతవార్త :**

ఆలయాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు తన వంతు సహకార ఉంటుందని వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాసునాయక్ శనివారం పేర్కొన్నారు. సింగరేణి మండలం కారేపల్లి సంత వెంకటేశ్వర ఆలయం కొత్తూరు తండా గ్రామాల్లో ఆలయాలని సందర్శించి ముక్కోటి వైకుంత ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. కారేపల్లి సంతాలయంలో వైరా ఎమ్మెల్యేకు ఆలయ సాంప్రదాయాలతో సంత ఆలయ చైర్మన్ అడ్డగోడ ఐలయ్య పూజారి శ్రీనివాస్ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్బంగా ప్రత్యేక పూజలు పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ.... ఆలయాలకు నిధులు



మంజూరు అయ్యేలా చూస్తానని పెండింగ్ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. నీటి సదుపాయం సమకూర్చ డంతో పాటు ఇతర వసతులకు నిధుల మంజూ రిలో మంత్రుల సహకారం తీసుకుంటానన్నారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు వ్యాపారవేత్త సురేందర్ మనీ ఆర్ ఇంట్లో తేనీటి విందుకు ఎమ్మెల్యే హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో ఫౌండరీ ట్రస్ట్ చైర్మన్ పట్టాబి రామారావు, పర్సా సనత్‌కుమార్, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, సొసైటీ డైరెక్టర్ హీరలాల్, సింగరేణి సర్పంచ్ ఆదరణ స్రవంతి, ఎంపీటీసీ



ఇమ్మడి రమాదేవి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్, మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు వీరప్రతాప్, టోనీ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావు, మాదారం గ్రామ సర్పంచ్ నాయక్ కుర్ర శ్రీనివాసరావు, గుగులోతు భీముడు దారావత్ బద్రునాయక్, గడ్డం వెంకటేశ్వర్లు, సముద్రాల వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# బలమైన విప్లవ కమ్యూనిస్టు నిర్మాణం ఐక్యతా జాతీయ

**కారేపల్లి, డిసెంబర్ 23, ప్రభాతవార్త :**

పీసీసీ సీపీఐ, ఎంఎల్, సీపీఐ, ఎంఎల్, ప్రజాపంథా, సీపీఐ ఎంఎల్ రివల్యూషనరి ఇన్ని యేటీవ్, 3విప్లవ కమ్యూనిస్టు పార్టీల వీలీనమవుతున్న సందర్భంగా 2024మార్చి 3,4,5తేదీల్లో ఖమ్మంలో జరిగే ఐక్యతా జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీ డివిజన్ కార్యదర్శి టీ ఝాన్సీ శనివారం పిలుపునిచ్చారు. సింగరేణి మండలం టేకులగూడెం గ్రామంలో సత్తిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ప్రజాపంథా సంయుక్త మండలాల కమిటీ సమావేశంలో మాట్లాడుతూ.... భారత విప్లవోద్యమం అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నదన్నారు. మారిన పరిస్దితులను సరిగ్గా అంచనా వేసుకోలేకపోయిందన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశ పెట్టుబడిదారీ విధానం విసిరే సవాళ్ళను అధిగమించడానికి కమ్యూనిస్టు విప్లవోద్యమం సైతం మార్పులు చేసుకోవాల్సి




ఉందన్నారు. ఆ కృషి కొనసాగింపే 3పార్టీల ఐక్యత అని అన్నారు. 14రాష్ట్రాలలో వివిధ స్దాయిలలో పనిచేసే 3పార్టీలు కలిసి చర్చించుకుని ఒక అవగాహన ఏర్పరచుకొని ఐక్యం కావాలని నిర్ణయించుకున్నాయన్నారు. 2024 మార్చి 3,4,5వ లేదీలలో ఖమ్మంలో ఐక్యత మహాసభ ఉంటుందన్నారు. దేశంలో బలమైన విప్లవ కమ్యూనిస్టు పార్టీ నిర్మాణానికి ఈ ఐక్యత సభ ఒక ముందడుగుగా ఉండాలని ఆశిస్తున్నామన్నారు. మార్చి 3న వేలాది మందితో ఖమ్మం నగరంలో మహా ప్రదర్శన, బహిరంగ సభ, 3, 4వ తేదీలలో జరిగే మహాసభకు దేశవ్యాప్తంగా 500ల మంది ప్రతినిధులు హాజరౌతారని వారన్నారు. 3విప్లవ పార్టీల ఐక్యత మహాసభకు ఆర్దికంగా సహకరించి బహిరంగ సభ ప్రదర్శనకు వేలాదిగా ప్రజలు తరలి జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాపంథా సంయుక్త మండలాల కార్యదర్శి గుమ్మడి సందీప్, సహాయ కార్యదర్శి ఎన్‌వి రాకేష్, డివిజన్ నాయకులు గుగులోతు తేజనాయక్, మండల నాయకులు భాస్కర్ పాపారావు, వేములపల్లి వీరన్న, అనసూర్య, సరోజిని రంగ్య, రాజు, బాలు తదితరులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్యేని కలిసిన హోలియా దాసరులు



**కారేపల్లి, డిసెంబర్ 23, ప్రభాతవార్త :**

ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం తొలిసారిగా కారేపల్లిలో పర్యటించిన ఎమ్మెల్యే రాందాస్‌నాయక్‌ను శనివారం ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్బంగా వైఎస్ఎస్ ఫంక్షన్ హాల్‌లో కారేపల్లి వార్డు సభ్యులు టంటం వెంకన్న ఆధ్వర్యంలో హోలియా దాసరులు ఎమ్మెల్యేని కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. మండల కేంద్రమైన కారేపల్లిలోని అన్ని వీధులు అభివృద్దిలో ఉన్నప్పటికి బీసీ కాలనీ ప్రాంతం చాలా వెనుకబడి ఉందని ప్రధానంగా రోడ్డు, నీటి సమస్యలతో ఇక్కడి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వార్డు సభ్యులు టంటం వెంకన్న ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళారు. ఈ కార్యక్రమంలో దానబోయిన పెద్దసమ్మయ్య, రావుల వెంకటేష్, తెలకలపల్లి సాలయ్య, దానబోయిన జంపయ్య, కంకణాల సతీష్, టంటం శ్రీను, రావుల వేణు, టంటం నర్సింహా, టంటం వెంకటేశ్వర్లు, దానబోయిన శేఖర్, టంటం వీరస్వామి, రావుల రాజశేఖర్, రావుల ప్రసాద్, దానబోయిన రాము పాల్గొన్నారు.

## ముక్కోటి ఏకాదశి ప్రత్యేక పూజలు



**కారేపల్లి,డిసెంబర్ 23, ప్రభాతవార్త :**

ముక్కోటి ఏకాదశి పర్వదినాన పలు ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు ఉత్తర ద్వారా దైవ సందర్శన ఏర్పాట్లు శనివారం నిర్వహించారు. సంత దేవాలయం మాదారం డోలమైట్ టౌన్‌షిప్‌లో గల వెంకటేశ్వరస్వామి ఆలయం కొత్తూరు తండాలో సీతారామ దేవస్దానం యందు ఆలయ కమిటీ సహకారంతో ఉత్తర ద్వార ప్రవేశం కొరకు విస్తృత



ఏర్పాట్లు చేశారు. మాదారం డోలమైట్ టౌన్‌షిప్ నందు గల వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఆలయ పూజారి సురేష్‌శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం చుట్టూ దేవుని పల్లకి సేవ నిర్వహించారు. ఆలయ పూజారి మాట్లాడుతూ.... దేవతలంతా వేకుంత ఏకాదశి రోజు దక్షణాయణం నుంచి ఉత్తరాయణ పుణ్యకాలానికి అంటే చీకటి నుంచి వెలుగులు చిమ్మె పగలులోకి వస్తారని పురాణాలు తెలుపుతున్నాయి. స్వర్గద్వారాలను తెరవగానే ముందుగా ఈ కాంతి ఉత్తర ద్వారం నుండి ప్రవేశిస్తుంది. అందుకే వైష్ణవ ఆలయాల్లో ఉత్తరం వైపు ఉన్న ద్వారాన్ని తెరిచి ఉంచుతారు. ఈ ద్వారం గుండా స్వామిని దర్శించుకుంటే పుణ్యం అని భావిస్తారు. వైకుంఠ ఏకాదశి (ముక్కోటి ఏకాదశి) మొదలు వరుసగా 10రోజులు వైకుంఠ ద్వార దర్శనం తెరచి ఉంటుందని పురాణాలు చెబుతున్నాయన్నారు.

# పేద మహిళలకు క్రిస్మస్ కిట్‌లు పంపిణీ





సత్తుపల్లి,డిసెంబర్ 23, ప్రభాతవార్త: కుల మతాలకు అతీయుతంగా అన్ని కులాలను గౌరవించేంది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, నూనత ప్రభుత్వం ఏర్పడిన తరువాత తొలిసారిగా క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని పేద క్రిష్టియన్ మహిళలకు ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ కిట్లు పంపిణీ చేశారు. సత్తుపల్లి మండలం, కొత్తూరు గ్రామంలో రైతు వేదికలో క్రిస్మస్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ సత్తుపల్లి మండలంలో 280 మంది పేద మహిళలకు క్రిస్మస్ కానుకగా కిట్లను అందజేయగా ఎమ్మెల్యే రాఘమయి చేతుల మీదుగా పంపణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ క్రిస్మస్ పండుగ, మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలను ఎమ్మెల్యే రాఘమయి తెలియజేశారు. ప్రభుత్వం గొప్ప సాంప్రదాయంతో క్రిస్మస్ పండుగ సందర్భంగా క్రైస్తవ పేద మహిళకు సీఎం రేవంత్ రెడ్డి పెద్ద మనుసుతో కిట్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గంలోని పెనుబల్లి, వేంసూరు, కల్లూరు, తల్లాడ ప్రతి మండలానికి 180 చొప్పున కిట్లను నుకగా అందజేసిందని ఎమ్మెల్యే డా. రాఘమయి ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ యోగీశ్వరరావు, ఎంపిడివో జయరామ్, ఏవో శ్రీనివాసరావు, కాంగ్రెస్ ప్రముఖులు కొత్తూరు ప్రభాకర్, చల్లగుళ్ల నర్సింహారావు, గౌరిగూడెం సర్పంచ్ మందపాటి ముత్తారెడ్డి, కౌన్సిలర్ దూదిపాల రాంబాబు, కాంగ్రెస్ నాయకులు కమల్ పాషa, నరేందర్‌రెడ్డి, దేశిరెడ్డి, వెంకటరామిరెడ్డి కేశవరెడ్డి, ఎన్‌సిసి రాష్ట్ర అధ్యక్షులు అలవాల కరుణాకర్, క్రైస్తవ సంఘ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

## ఏఐటియుసిని గెలిపించండి

సత్తుపల్లి,డిసెంబర్ 23,ప్రభాతవార్త: ఈనెల 27వ తేదీన జరిగే సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలో ఏఐటియుసిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ సీనియర్ నాయకులు సముద్రాల సుధాకర్, ధార భీమయ్య, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణలు జేవీఆర్ ఓసి కార్మికులకు పిలుపునిచ్చారు. సింగరేణి వర్కర్స్ కాలరీస్ యూనియన్ సీనియర్ నాయకుల విస్తృత ప్రచారంలో భాగంగా శనివారం జేవీఆర్ ఓసీ కార్మికులను కలిసి మాట్లాడుతూ గతంలో గెలిచినటువంటి యూనియన్ సింగరేణి కార్మికులను మోసం చేసిందని, అధికార పార్టీ సంఘాలను గెలిపించడం వల్ల సింగరేణిలో తీవ్రమైన నష్టం వాటిల్లితుందని వివరించారు. 80 సంవత్సరాలుగా కార్మికుల హక్కుల కోసం పోరాడుతున్న సింగరేణి వర్కర్స్ యూనియన్ ఏఐటియుసిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు. ఈ ఎన్నికల్లో సింగరేణిని గెలిపించడం ద్వారా సింగరేణి పరిరక్షణ జరుగుతుందని అన్నారు.



సింగరేణి చట్టాలు అమలు చేసే సత్తా ఒక్క ఏఐటియుసికే సాధ్యమని, నక్షత్రం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో ఏఐటియుసిని గెలిపించుకుందామని సముద్రాల సుధాకర్, ధార భీమయ్య, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ అన్నారు.

# మానవ మనుగడకు భగద్గీత మార్గదర్శం

### సీనియర్ సివిల్ జడ్జి అరుణ కుమారి

సత్తుపల్లి,డిసెంబర్ 23,ప్రభాతవార్త: మానవ జీవితానికి భగద్గీత దిశా నిర్దేశం చేస్తుందని, కర్తవ్య దీక్షను భగద్గీత బోధిస్తుందని సీనియర్ సివిల్ జడ్జి అరుణ కుమారి అన్నారు. శనివారం గీతా జయంతి సందర్భంగా విశ్వశాంతి విదాలయంలో వాస రచన, వకృత్వ, భగవద్గీత సారంశం, వివిధ రకాల సామర్థ్య పోటీలు నిర్వహించడం జరిగింది. విశ్వశాంతి పాఠశాలలో ఏర్పాటు చేసిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి సీనియర్ జడ్జి అరుణ కుమారి



ముఖ్య అతిథులుగా హాజరై గెలు పొందిన విద్యార్థుల కు బహుమతులు ప్రధానం చేశారు. మనలో విలువలు లోపించినపుడు , సందిగ్ధ స్థితిలో ఉన్నప్పుడు భగద్గీత మార్గదర్శనం చేస్తుందని వివరించారు. సధాశివునిపేట ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని స్వర్ణలత గీత ప్రథమ అధ్యాయంలోని 47 శ్లోకాలను నేర్చుకొని ప్రత్యేక ప్రసంశలు పొందింది. కార్యక్రమంలో సృజన నిర్వాహకురాలు గట్టె వాసు, రామకృష్ణ, మధుసూధన రాజు, మల్లిఖార్జునరావు, రమణమూర్తి, మాదిరాజు మాలతి, బార్ అసోసియేట్ ప్రధాన కార్యదర్శి బొర్రా వెంకట్రావు, బ్రహ్మకుమారి సమాజం నుండి ఎస్. వెంకట్రావు, విశ్వశాంతి నిలయం కరస్పాండెంట్ పసుపులేటి నాగేశ్వరరావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన కాంగ్రెస్ నేత

సత్తుపల్లి,డిసెంబర్ 23,ప్రభాతవార్త:



ఎమ్మెల్యే డా. రాఘమి దయానంద్ హైదరాబాదులోని మండల కాంగ్రెస్ నాయకులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి దందపతులు శనివారం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. సుబ్బారెడ్డి కు మార్దె జన్మదినం సందర్భంగా హైదరాబాదులోని ఆయన స్వగృహానికి వెళ్లి కేక్ కట్ చేసి ఎమ్మెల్యే ఆశీర్వదించారు.

## ముందస్తు సెమీ క్రిస్మస్ వేడుకలు

కల్లూరు, డిసెంబర్ 23, ప్రభాతవార్త



కల్లూరు పట్టణ పరిధిలోగల సెయింట్ మైకేల్ పాఠశాలలో శనివారం ముందస్తు సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా స్కూల్ అధినేత మానుకొండ కిరణ్, వారి తండ్రి మానుకొండ సుదర్శన్, వారి కుటుంబ సభ్యులు కలిసి కేక్ కట్ చేసి సెమీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు రవికాంత్, నాజి, పుల్లారావు, మాతిపోగు సతీష్, అరుణ, శ్వేత తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవులకు దుస్తులు పంపిణీ



కల్లూరు, డిసెంబర్ 23, ప్రభాతవార్త

క్రిస్టమస్ పర్వదినాన్ని పురస్కరించుకుని కల్లూరు పట్టణంలోని క్రైస్తవ సోదర సోదరీమణులకు, చర్చి పాస్టర్లకు శనివారం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దుస్తులను పంపిణి చేశారు. క్రైస్తవులంతా సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు, ఉపదేశకులు, క్రైస్తవ సంఘాలు పాల్గొన్నారు.

## ఉత్తర ద్వారంలో భక్తులకు దర్శనమిచ్చిన స్వామి

కల్లూరు, డిసెంబర్ 23, ప్రభాతవార్త

కల్లూరులో గల శ్రీ సంతాన వేణుగోపాలస్వామి దేవాలయం, పంచదార పరిశ్రమలలో కొలువై ఉన్న దేవాలయంలో శనివారం భక్తులకు ఉత్తర ద్వారంలో దర్శనమిచ్చారు. తెల్లవారుజాము నుంచి భక్తులు స్వామి వారి దర్శనానికి పోటెత్తారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, మహిళా భక్తులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి వార్త



## సస్పెన్షన్ విధించడం ప్రజాస్వామ్యాన్ని అస్థిరతపరిచినట్లే




పెనుబల్లి, డిసెంబర్ 23, ప్రభాతవార్త

ప్రతిపక్ష పార్లమెంట్ సభ్యులను పార్లమెంట్ నుండి సస్పెన్షన్ విధించడం ప్రజాస్వామ్యాన్ని అస్థిరతపరిచినట్లేనని సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యురాలు మాచర్ల భారతి అన్నారు. శనివారం పెనుబల్లి సిపిఎం పార్టీ మండల కమిటి సమావేశం చలమాల విఠల్‌రావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రంలో బిజేపి నియంతృత్వ పోకడతో ఏలుతుందన్నారు. ఎన్నికలు ఓట్లు, సీట్లు గీటురాయిగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పోరాడుతుందన్నారు. నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమం కోసం ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలుపరచాలని ఆ పార్టీ నిర్వహించే ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తే స్వాగతిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు మాదినేని రమేష్, చలమాల విఠల్‌రావు, సిపిఎం మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు, తాండ్ర రాజేశ్వరరావు, మేకల బాజి, నాగమణి, గుడిమెట్ల బాబు తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ కానుకలు పంపిణీ





పెనుబల్లి, డిసెంబర్ 23, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రం క్రైస్తవ కుటుంబాలకు క్రిస్మస్, నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేస్తూ పంపిణీకి పంపించిన క్రిస్మస్ కానుకలను శనివారం మండల పరిధిలోని వియం. బంజర్ గ్రామంలోని బైబిల్ మిషన్ చర్చిలో సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాగమయి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఆ యేసు ప్రభువు ప్రజలందరని సుఖ సంతోషాలతో ఆశీర్వదించాలని ప్రార్థనల్లో పాల్గొన్నారు. అలాగే మండల పరిధిలోని కుప్పెనకుంట్ల, గౌరారం, లింగపాలెం, తాళ్ళపెంట, పాత కారాయిగూడెం, మండాలపాడు, కెఎం. బంజర్, కొత్త లంకపల్లి, పెనుబల్లి గ్రామాలకు చెందిన 12 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులు ఎమ్మెల్యే రాగమయి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ గంటా ప్రతాప్, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్, వంకాయలపాటి వెంకటేశ్వరరావు, చీకటి రామారావు, బొర్రా కోటేశ్వరరావు, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు దుస్తులు పంపిణీ

పెనుబల్లి, డిసెంబర్ 23, ప్రభాతవార్త



క్రిస్టమస్ పర్వదినాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని బయ్యన్న గూడెం గ్రామపంచాయితీ హరిజన వాడలో శనివారం సుమారు 300 మంది పేద క్రైస్తవులకు బయ్యన్నగూడెం గ్రామానికి చెందిన పులివర్తి కన్నయ్య దుస్తులు పంపిణీ చేశారు. జనవరి 1వ తేదీన గ్రామంలోని పేదలకు దుస్తులు పంపిణీ కార్యక్రమం చేయనున్నట్లు కన్నయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో కావిటి శ్రీను, పామర్తి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నేలకొండపల్లిలో ముక్కోటి వేడుకలు

**నేలకొండపల్లి, ప్రభాతవార్త:**

ముక్కోటి వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని నేలకొండపల్లిలోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం నందు శనివారం తెల్లవారు జామున అత్యంత ఘనంగా ముక్కోటి పూజా వేడుకలు జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విశేష పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయం ఈవో పి.నారాయణా ఛార్యులు, దేవాలయ అర్చకులు తూపురాణి మధుసూదనాచార్యులు, నేలకొండపల్లి గ్రామ సర్పంచ్ రాయపూడి నవీన్, ఉపసర్పంచ్ లక్కం ఏడుకొండలు, భక్తులు రాయపూడి శ్రీనివాసరావు, వంగవేటి



నాగేశ్వరరావు, మైసా శంకర్, గెల్లా వెంకటేశ్వరరావు, రేగూరి హనుమంతరావు, రేగూరి వాసవి, వంగవీటి కిశోర్, వంగవీటి సావిత్రి, సిరికొండ నాగేశ్వరరావు, సిరికొండ ఉమామహేశ్వరి, గోళ్ళ లక్ష్మీనారాయణ, కొల్లి గోపాలరావు, గెల్లా కృష్ణారావు, గెల్లా రామ్మోహన్‌రావు, మేళ్ళచెరువు నాగేశ్వరరావు, బాజా నాగేశ్వరరావు, గుడిబోయిన వెంకటేశ్వర్లు, చెరుకు రంగయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే, గ్రామంలోని భక్తరామదాసు ధ్యాన మందిరం నందు అర్చకులు సౌమిత్రి రమేష్, శ్రీరాజగోపాలస్వామి దేవాలయం నందు అర్చకులు ముడుంబై రామానుజాచార్యులు పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అలాగే, స్థానిక రామాలయం నందు ముక్కోటి ఏకాదశి పూజలు చేసారు. మహిళా భక్తులు శ్రీరామనామ సంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# కామేపల్లిలో వైభవంగా గీతా జయంతి వేడుకలు



**కామేపల్లి, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన కామేపల్లిలోని అవధూతేంద్ర సరస్వతి స్వామి స్మృతి మందిరంలో 109వ,గీతా జయంతి వేడుకలను అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో శనివారం నిర్వహించారు.ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉత్తరద్వారా దర్శనం లక్ష్మణ సమేత



సీతారామచంద్రస్వామికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు.అనంతరం సరస్వతి స్వామి వారికి పాదపూజ,గీతా జయంతి సందర్భంగా గీతా పారాయణం నిర్వహించడం జరిగింది.ఈ వేడుకల్లో అవధూతేంద్ర భక్త



మండలి అధ్యక్షులు గొట్టుపర్తి శివాజి,నాగుబండి హన్మంతరావు,బైరోజు శ్రీనివాసచారి,గొట్టుపర్తి నాగభూషణరావు,కేసగాని నాగయ్య, నర్సింహాశర్మ, కోటగిరి రాము,నాగుబండి రమణ, మోసం కృష్ణమూర్తి,మేకల నాగేష్, పోరుండ్ల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# కామేపల్లి వైద్యశాలను సందర్శించిన డీఎంవో

**కామేపల్లి, ప్రభాతవార్త:**

కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిఎంవో లక్ష్మీనారాయణ శనివారం సందర్శించారు.ఈ సందర్భంగా సీజనల్ వ్యాధులు వాటి నియంత్రణకు తీసుకుంటున్న చర్యల వివరాలను డాక్టర్ నెల్లూరి చందన,సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.అదే విధంగా డెంగ్యూ జ్వరాలను కూడా అడిగి తెలుసుకోన్నారు.

అనంతరం డీఎంవో మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్య విషయంలో అప్రమత్తంగా ఉండాలని



కోరారు.సీజనల్ వ్యాధులు, డెంగ్యూ, జ్వరాల పట్ల తస్మాత్ జాగ్రత్త అన్నారు.ప్రభుత్వ వైద్య సేవలను ప్రజలు ముఖ్యంగా రోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అందరికీ ఆరోగ్యాన్ని అందించటమే ప్రభుత్వ



లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో హెచ్ఈవో బి.దూప్‌సింగ్,డిపిఎంవో బి.కృష్ణ, ఫార్మసిస్ట్‌లు సిరాజ్ బేగం,కొత్తపల్లి కృష్ణారావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**కామేపల్లి, ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం కొత్తలింగాల ధనలక్ష్మీ ఫంక్షన్ హాల్‌లో సెమీ క్రిస్మస్ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు.చర్చి పాస్టర్లు,క్రైస్తవ సోదరులు వేడుకలను సాంప్రదాయ బద్దంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.ప్రత్యేక ప్రార్థనల అనంతరం కేకు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.తహాశీల్దార్ చల్లూరి సుధాకర్,ఎంపిడివో కుడుముల విజయభాస్కర్‌రెడ్డి, ఎస్సై పి.ప్రవీణ్‌కుమార్ ముఖ్యఅతిథులుగా పాల్గొని క్రైస్తవ సోదరులకు సెమీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.ఈనెల 25న క్రిస్మస్ వేడుకలను కలిసి కట్టుగా ఆనందంగా జరుపుకోవాలని కోరారు.జీసస్ సందేశానికి అనుగుణంగా నడుచుకోవాలని,సత్ ప్రవర్తనతో మెలగాలని కోరారు.ఆధ్యాత్మిక జీవనంను అలవర్చుకునిముందుకు సాగాలని



కోరారు.ఆధ్యాత్మిక జీవనం అభివృద్ధికి తొలిమెట్టు అన్నారు.ఎస్.అబ్రహం అధ్యక్షతన మండల స్థాయిలో ఘనంగా నిర్వహించిన ఈ సెమీ క్రిస్మస్ వేడుకలలోఫాస్టర్ల ఫెలోషిప్ కు చెందిన దొడ్డిగర్ల ప్రభుదాసు,ఎన్నమాల శ్యామ్‌సుందర్,జెల్లా దేవమణి, ఎస్ అబ్రహం, శ్యామ్‌సన్, నీల్‌కుమార్, ఎలీషా శ్రీనివాస్, రాజన్న,యోహాన్, యోసోబు, పింజరమడు ఎంపిటీసీ సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, జిల్లా నాయకులు షేక్ ఫత్తేమహ్మద్,మండల వర్కింగ్‌ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ,సొసైటి డైరెక్టర్ గుజ్జర్లపూడి రాంబాబు,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు దేవెండ్ల రామకృష్ణ, కోలా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.






## మంత్రి పొంగులేటికి ఘనంగా స్వాగతం



**నేలకొండపల్లి, డిసెంబర్ 23 ప్రభాతవార్త:**

రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచారశాఖా మంత్రి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మొదటి సారిగా శనివారం సరిహద్దు గ్రామమైన పైనంపల్లికి రాగా కాంగ్రేస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మోటార్ సైకిళ్ళు, కార్లతో ర్యాలీగా ఘనంగా స్వాగతం పలికారు. కోదాడ మీదుగా కూసుమంచి మండలం లోని పాలేరులో జరుగనున్న సమావేశంలో పాల్గొనేందుకు మంత్రి పొంగులేటి పైనంపల్లి గ్రామంకు రాగా కాంగ్రేస్ శ్రేణులు ఎదురేగి స్వాగతం పలికారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి పలువురు కాంగ్రేస్ నాయకులు శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య, కాంగ్రేస్ నాయకులు శాఖమూరి రమేష్, నెల్లూరి భద్రయ్యా, వజ్జ శ్రీనివాసరావు, వెన్నపూసల సీతారాములు, కొడాలి గోవిందరావు, బొడ్డు బొందయ్యా, రేగూరి హనుమంతరావు, రేగూరి వాసవి, మైసా శంకర్, మామిడి వెంకన్న, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల సత్యనారాయణ, గూడవల్లి రామబ్రహ్మం, జెర్రిపోతుల అంజని, రావెళ్ళ కృష్ణారావు, రంగిశెట్టి వెంకటప్పయ్యా, కడియాల నరేష్, ముత్తినేని వీరయ్యా, రెడ్డిమళ్ళ బాబురెడ్డి, నల్లాని మల్లిఖార్జునరావు, గుడిపాటి ముక్కంటి, గుడిబోయిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ రైతులకు ఘనంగా సన్మానం

**నేలకొండపల్లి, డిసెంబర్ 23 ప్రభాతవార్త:**

జాతీయ రైతు దినోత్సవంను పురస్కరించుకుని శనివారం మహబూబాబాద్ నందు రైతు సహాయ వేదిక ఆధ్వర్యంలో నేలకొండపల్లి



భక్తరామదాసు సర్వీస్ సొసైటీకి చెందిన పలువురు ఉత్తమ రైతులకు ఘనంగా సన్మానించారు. ఉత్తమ రైతులకు శాలువాలు కప్పి మెమెంటోలను అందచేసారు. సన్మానం పొందిన ఉత్తమ రైతులలో తెల్లగొరల చినలింగస్వామి, పొన్నగాని శ్రీనివాసరావు, వెల్లంపల్లి శ్రీనివాసరావు, యలమద్ది లెనిన్, చావ గణపతి తదితరులు ఉన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో ఉత్తమ రైతులకు సన్మానం చేసారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, అధికారులు పాల్గొన్నారు.

## క్రైస్తవ కుటుంబాలకు చీరలు పంపిణీ

**కారేపలి, డిసెంబర్ 23, ప్రభాతవార్త :**

కారేపల్లిలో గల క్రైస్తవ కుటుంబాలకు మండల మైనార్టీ సంఘం టీఆర్ఎస్ నాయకులు ఎస్‌కె గౌస్ ఉద్దీన్ శనివారం చీరలను క్రిస్టమస్ కానుకగా అందజేశారు. మాజీ శాసన సభ్యులు బానోతు మదన్‌లాల్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రైస్తవ సోదరీ సోదరీమణులను క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. పండుగ సంరద్భంలో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలనిక్రిస్మస్ కానుకను 110కుటుంబాలకు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు డి రవీందర్ గౌడ్, ఆదరణ రాములు, ఖలీలుద్దీన్, గంగారబోయిన సత్యం, తొగర రమేష్, నస్రిన్, రోహిత, ఫిరోజ్ మోసిన్, సద్దాం మున్నా, అజాద్, ముస్తాప్, తోమి మున్వర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

...............................

# అధ్యాంతం... అమోఘం

-భూలోక వైకుంఠం ..
-ఉత్తర ద్వారం నుండి భక్తకోటికి దర్శనమిచ్చిన వైకుంఠ రాముడు
-కన్నులారా వీక్షించి తరించిన భక్తజనం
-శ్రీరామ నామజపంతో మారుమ్రోగిన భద్రాద్రి
-భక్తుల సేవలో తరించిన అధికార యంత్రాంగం
-వైకుంఠ రాముడిని దర్శించుకున్న ప్రజాప్రతినిధులు



భద్రాచలం, ప్రభాతవార్త :

బంగారు గరుఢ వాహనంపై శ్రీమన్నారాయణుడు,స్వర్ణగజ వాహనంపై సీతామహాలక్ష్మి అమ్మవారు, పసిడి హనుమద్వాహనంపై లక్ష్మణస్వామి భక్తుల జయ జయ ధ్వానాలతో మంగళవాయిద్యాలతో శ్రీస్వామి వారి అంతరాలయం నుండి విహరిస్తూ శనివారం ఉదయం 5 గంటలకు వేదఘోష నడుమ వైకుంఠ ద్వారం ద్వారా భక్తజనులకు దర్శనమిచ్చిన దృశ్యం భూలోక వైకుంఠాన్ని తలపించింది. దక్షిణ అయోధ్యగా పేరొందిన భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలు ఈ నెల 13వ తేదీన అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి.ఈ నేపథ్యంలో శనివారం వైకుంఠ ఏకాదశి పర్వదినంన, అతి ప్రధానమైన ఘట్టం ఉత్తరద్వార దర్శన మహోత్సవంగా వైభవోపేతంగా జరిగింది. వేకువజామున భద్రాద్రి రాముడు సీతా,లక్ష్మణ సమేతుడై ఉత్తరద్వారంలో దర్శనమిచ్చారు. ఈ ఘట్టానికి మిథిలా స్టేడియం ఎదురుగా ఉన్న ఉత్తరద్వారం వేదికైంది. ముందుగా గరుఢ వాహనంపై శ్రీరామచంద్రుడు, గజ వాహనంపై సీతామహాలక్ష్మి అమ్మవారు, హనుమత్‌వాహనంపై లక్ష్మణ స్వామి వారలు ఆశీనులై భక్తులకు దర్శనమిచ్చారు. ఈ మహోత్సవం భూలోకంలో వైకుంఠాన్ని తలపించింది. భద్రాద్రి శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆలయంలో మంగళవాయిద్యాలు, వేదఘోష నడుమ తెరుచుకున్న వైకుంఠ ద్వారం భక్తులందరిని కనువిందు చేశాయి. తెల్లవారుజామున 4.30 నిమిషాల నుండి శ్రీవైకుంఠ ఏకాదశి వైభవము (ప్రవచనము)ను అర్చకస్వాములు నిర్వహిస్తుండగా భక్తులందరూ భక్తి పారవశ్యంతో శ్రీస్వామి వారి దర్శనభాగ్యం కోసం ఎదురుచూస్తుండగా సరిగ్గా 5 గంటలకు వివిధ మంగళవాద్య - ఘంటా- వేద ఘోషా నడుమ వైకుంఠ ద్వారం తెరుచుకుంది. వైకుంఠ ద్వారం నుండి భద్రాద్రి రాముడు వైకుంఠ రాముడై భక్తులను ఆశీర్వదించారు. దీంతో భక్తులను తన్మయత్వంతో పులకరించిపోయారు. ఉదయం 5 గంటల నుండి 5 గంటల 11 నిమిషాల వరకు వినతాసుతవాహన కీర్తనతో నాదసర్వము, 5 గంటల 11 నిమిషాల నుండి 5 గంటల 20 నిమిషాల వరకు ఆరాధన, శ్రీరామ షడక్షరీ శతనామార్చనను అర్చకస్వాములు వైభవోపేతంగా జరిపారు. అదేవిధంగా 5.20 గంటల నుండి 5.30 గంటల వరకు చతుర్వేదముల విన్నపములు, 5.30 గంటల నుండి 5.40 గంటల వరకు ద్వార దర్శన ప్రాశస్త్యంను వివరించారు. అనంతరం 5.40 గంటల నుండి 6 గంటల వరకు గద్యత్రయము విన్నపము, తిరుప్పల్లాండు మంగళాశాసనమ్, 108 వత్తులతో హారతులు ఇచ్చారు. భక్త రామదాసు కాలం నుండి వస్తున్న సంప్రదాయం ప్రకారం భద్రాచలం తహసిల్దార్ శ్రీనివాస్ మూలవరులకు స్నపనం నిర్వహించారు. 6 గంటల నుండి "అడుగో ! కోదండపాణి " కీర్తనతో వైకుంఠ ద్వారము నుండి శ్రీస్వామి వారి ఉత్థాపన అనంతరం తిరువీధి సేవకు బయలుదేరారు. చలువ చప్పర వాహనంపై పెరియాళ్వార్, నమ్మాళ్వార్, మరో వాహనంపై అందాకమ్మవారు, హనుమద్ వాహనంపై లక్ష్మణస్వామి, గజ వాహనంపై సీతమ్మ వారు, గరుడ వాహనంపై శ్రీరామచంద్రమూర్తుల తిరువీధి సేవ మేళతాళాలు, భాజా భజంత్రీలు, వేదమంత్రోచ్చారణల మధ్య శోభయమానంగా సాగింది. దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి వేదికపై శ్రీస్వామి వారికి జరుగుతున్న పూజా కైంకర్యాలను పర్యవేక్షించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా కలెక్టర్ డా.ప్రియాంక ఆల అన్ని ఏర్పాట్లు చేశారు. ఎప్పటికప్పుడు యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. ప్రతి సెక్టార్‌లో ఏర్పాట్లు పర్యవేక్షణకు జిల్లా అధికారులను, లైజన్ అధికారులను నియమించారు. బందోబస్తు ఏర్పాట్లను ఎస్పీ డా.వినీత్ పర్యవేక్షించారు. వేడుకలకు ఉప ముఖ్యమంత్రి సతీమణి మల్లు నందిని భట్టి విక్రమార్క, భద్రాచలం, పినపాక, ఇల్లందు, అశ్వారావుపేట శాసనసభ్యులు డా.తెల్లం వెంకట్‌రావు, పాయం వెంకటేశ్వర్లు, కోరం కనకయ్య, జారే ఆదినారాయణ, ఖమ్మం కలెక్టర్ వీ.పీ.గౌతం దంపతులు, ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్ దంపతులు, అదనపు కలెక్టర్‌లు డా.రాంబాబు, మధుసూదన్‌రాజు, ఏఎస్పీ పంకజ్ పరితోష్ ఉత్తరద్వార ఘటాన్ని తిలకించారు. ఉత్తర ద్వార దర్శనం అనంతరం భక్తులందరూ ఉత్తర ద్వారం గుండా దేవస్థానంలోని గర్భగుడిలోకి ప్రవేశించి స్వామి వారి దర్శనం చేసుకునేలా భద్రాచలం ఏఎస్పీ పారితోష్ పంకజ్, దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి, ఆర్డీవో మంగీలాల్‌లు, సీ.ఐ నాగరాజురెడ్డిలు దగ్గరుండి భక్తులకు ఆధ్యాత్మిక చెంతనలో దర్శనం చేసుకొనుటకు అవసరమైన వాతావరణం కల్పించడానికి ప్రత్యేక చర్యలు చేపట్టారు. భక్తులందరికి లడ్డూ, పులిహోర తదితర ప్రసాదాలు అందేలా దేవస్థాన అధికారులు పలు కూడళ్ళల్లోని ప్రసాద కౌంటర్‌లను పర్యవేక్షించారు. అదేవిధంగా శనివారం సాయంత్రం నుండి శ్రీస్వామి వారికి నిర్వహించే రాపత్తు ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి.











## కలెక్టరేట్‌లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

- పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల

కొత్తగూడెం, డిసెంబర్ 23 - ప్రభాతవార్త:

శనివారం ఐడీవోసీ కార్యాలయంలో సెమీక్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి అందరికీ స్వీట్లు పంచారు. జిల్లా ప్రజలకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. క్రీస్తు జన్మించిన రోజును క్రిస్మస్ పండుగగా ప్రజలు ఎంతో సంతోషంగా, ఆనందంగా,భక్తిశ్రద్దలతో వేడుకలు చేసుకుంటారని అన్నారు. అభివృద్ధిలో మన జిల్లా ఆదర్శంతంగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌లు రాంబాబు, మదుసూధన్ రాజు, జెడ్పీ సీఈవో విద్యాలత, మైనార్టీ సంక్షేమాధికారిసంజీవరావు, డీఆర్‌వో రవీంద్రనాథ్, ఎస్సీ అభివృద్ధి అధికారి అనసూర్య, ఉపాధి కల్పనాధికారి విజేత, ఇంటర్మీడియట్ సులోచనారాణి, వైద్యాధికారి శిరీష పాల్గొన్నారు.

వార్త
విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
ఖమ్మం జిల్లా :
తిరుమలాయపాలెం,
కూసుమంచి,
మధిర
మధిర టౌన్
సంప్రదించాల్సిన చిరునామా
జె వెంకటరత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364